
షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక




సంపుటి : 1 సంచిక : 312 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 28 సెప్టెంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 312 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Saturday 28 September 2024 PAGES : 8 PRICE : 5/-



## అన్యమతస్తులను టీటీడీలోకి తీసుకోవద్దని చెప్పినా జగన్ వినలేదు

- తిరుమల గురించి లక్షలాది మంది సంతకాల సేకరణ చేసి ఇచ్చినా జగన్ ఎందుకు పట్టించుకోలేదు
- బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి
- ఏపీలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉచిత ఇసుక విధానాన్ని ప్రజల కోసం అమలు చేస్తోంది
- వైసీపీ నేతలకు నచ్చిన వారికి ఇసుక రీచ్‌లు కట్టబెట్టి దోపిడీ చేశారు
- గ్రామాలు అభివృద్ధి చెందకుండా నిధులను జగన్ ప్రభుత్వం దారి మళ్లించింది

విజయవాడ

తిరుమల లడ్డూ ప్రసాదాన్ని కూడా వైసీపీ ప్రభుత్వం కల్తీ చేసిందని బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు. అన్యమతస్తులను టీటీడీలోకి తీసుకోవద్దని చెప్పినా కూడా ఆనాడు మాజీ సీఎం జగన్ తమ మాట వినలేదని అన్నారు. తిరుమల గురించి లక్షలాది మంది సంతకాల సేకరణ చేసి ఇచ్చినా జగన్ ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. బీజేపీ సభ్యత్వ నమోదుపై - మిగతా 3లో




## ఆ ఐదు రాష్ట్రాలే ... దేశాభివృద్ధికి కీలకం

- రాబోయే ఐదేళ్లలో మూడో స్థానానికి చేరుకుంటామన్న మోదీ
- దేశ ఆర్థికాభివృద్ధిలో దేశంలోని కీలకంగా వ్యవహరిస్తున్న పలు రాష్ట్రాలు
- దేశ తలసరి ఆదాయాన్ని మించి ఆ రాష్ట్రాల తలసరి ఆదాయం
- దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నుదన్నుగా దక్షిణాదిలోని ఐదు రాష్ట్రాలు కీలకం

# ఆ నిబంధనలు పాటించాల్సిందే

- తిరుమలలో ఎప్పటినుంచో డిక్లరేషన్ ఉంది..
- ఎవరైనా పాటించాల్సిందే
- జగన్‌కు చంద్రబాబు కౌంటర్
- తక్కువ ధరకే టెండర్ ఇచ్చి నాసిరకం లేని నెయ్యిని సరఫరా చేసి అపవిత్రం చేశారు
- వైసీపీకి రాజకీయ పార్టీకి ఉండవలసిన లక్షణాలు లేవు
- హుుందాతనం లేదు. రాజకీయాల్లో ఉండే అర్హతలేదు
- తిరుమల కోట్ల మంది హిందువుల పుణ్యక్షేత్రమన్న చంద్రబాబు
- భక్తుల మనోభావాలను పరిరక్షించేందుకు తమ ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తుందని వ్యాఖ్య
- ఆలయ ఆచారాలకు భిన్నంగా ఎవరూ వ్యవహరించవద్దని విన్నపం



అమరావతి

ఏ మతానికైనా కొన్ని సంప్రదాయాలు, ఆచారాలు ఉంటాయని, వాటిని ఎవరైనా ఆచారాలను పాటించాల్సిందేనని ఏపీ సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. తిరుమల, హిందువులకు పవిత్రమైన పుణ్యక్షేత్రమని, హిందూయేతరులు ఆలయాన్ని సందర్శించినపుడు డిక్లరేషన్ ఇవ్వాలని ఎప్పటి నుంచో ఉందని తెలిపారు. వాటిని ఎవరైనా పాటించాల్సిందేనని వెల్లడించారు. శుక్రవారం రాత్రి ఆయన మీడియాతో మాట్లాడారు. తిరుమల పర్యటన అభ్యంతరాలపై వైసీపీ అధినేత వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలను చంద్రబాబు తప్పుబట్టారు. చాలా మంది డిక్లరేషన్ ఇచ్చి స్వామి వారిని గౌరవంగా దర్శించుకున్నారని అన్నారు. ఇతర మతాలను గౌరవించడం అంటే ఆయా ఆలయాల సంప్రదాయాలను పాటించడమేనని పేర్కొన్నారు. అన్యమతస్థుడైన డిక్లరేషన్ ఎందుకు ఇవ్వవని జగన్‌ను ప్రశ్నించారు. ఇంతకుముందు కూడా జగన్ నియమాలు ఉల్లంఘించి తిరుమల వెళ్లారని ఆరోపించారు. జగన్‌ను తిరుమలకు వెళ్లవద్దని ఎవరూ - మిగతా 3లో

## హిందూయేతరుల కోసం బోర్డుల ఏర్పాటు

- టీటీడీ మరో సంచలన నిర్ణయం..
- వెంటనే ఒకటి మినహా అన్నీ తొలగింపు
- అన్యమతస్తుల కోసం టీటీడీ కీలక నిర్ణయం...
- జగన్ తిరుమల పర్యటన ప్రకటనతో తెరపైకి డిక్లరేషన్ అంశం
- హిందూయేతరులు పాటించాల్సిన నిబంధనలతో బోర్డులు
- టీటీడీ నిబంధనలు తప్పక పాటించాల్సిందేనన్న సీఎం చంద్రబాబు



## దసరా తరువాత ఏపీకి కుంకి ఏనుగులు

- డిప్యూటీ సీఎం పవన్, కర్ణాటక మంత్రి ఈశ్వర్ మధ్య ఎంఓయూ ఒప్పందం
- కుంకీ ఏనుగుల అంశంపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్రమంత్రి, అటవీశాఖ అధికారులతో చర్చించాం
- ఏపీ, కర్ణాటక, కేరళ, తమిళనాడు ఎలిఫెంట్ కారిడార్ ఏర్పాటుకు నిర్ణయించాం
- మావటి, కావటిలకు శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేసి వారిలో సామర్థ్యాన్ని పెంచనున్నాం
- కుంకీ ఏనుగుల వల్ల ఏనుగుల దాడులను అరికట్టే అవకాశం
- ఎర్రచందనం స్మగ్లింగ్‌ను ఏపీ, కర్ణాటక సంయుక్తంగా అరికట్టేందకు ఒప్పందం చేసుకున్నాం
- కర్నాటకలో ఐటీ పనితీరు చాలా అద్భతంగా ఉంది

విజయవాడ

కుంకీ ఏనుగుల ద్వారా పంట పొలాలను రక్షించేలా, ఏనుగుల దాడులను నిరోధించేలా కర్నాటక, ఏపీ ప్రభుత్వాల మధ్య ఒప్పందం కుదిరింది. ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు, అటవీ శాఖ అధికారుల మధ్య ఆరు అంశాలకు సంబంధించిన పత్రాలపై శుక్రవారం సంతకాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో మంత్రులు ఏపీ నుంచి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కర్నాటక మంత్రి - మిగతా 3లో





## రెండు నెలలైనా విచారణకు ఎందుకు ఆదేశించలేదు

- జగన్ హయాంలోనే తిరుమల లడ్డూలో కల్తీ...
- సీజేఐకి లేఖ రాశాను: వైఎస్ షర్మిల
- లడ్డూలో జంతువుల కొవ్వు ఉన్నట్టు ల్యాబ్ పరీక్షల్లో తేలిందన్న షర్మిల
- నిజానిజాలు ప్రజలకు తెలియాలని వ్యాఖ్య
- తిరుమల డిక్లరేషన్ అందరికీ వర్తిస్తుందన్న షర్మిల

విజయవాడ

మాజీ ముఖ్యమంత్రి జగన్ తిరుమల పర్యటన, డిక్లరేషన్ అంశంపై రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఈ అంశంపై ఏపీసీసీ చీఫ్ షర్మిల స్పందించారు. తిరుమలలో జగన్ డిక్లరేషన్ ఇవ్వాల్సిన అవసరం ఉందా అని షర్మిలను మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. తిరుమలలో డిక్లరేషన్ ఇవ్వాల్సిన రూల్ అందరికీ వర్తిస్తుందని - మిగతా 3లో

# నా మతం.. మానవత్వం

- నా కులం ఏందో అందరికీ తెలుసు..
- నా మతం మానవత్వం అని డిక్లరేషన్ లో రాసుకోండి: జగన్
- నాలుగు గోడల మధ్య బైబిల్ చదువుతానన్న జగన్
- బయటకు పోతే హిందూత్వాన్ని, ముస్లిం, సిక్కు మతాలను గౌరవిస్తా.. అనుసరిస్తా
- 15 సార్లకు పైగా తిరుమలకు వెళ్లానన్న మాజీ సీఎం
- తనను డిక్లరేషన్ అడుగుతున్నారని మండిపాటు
- చంద్రబాబును బీజేపీ పెద్దలు ఎందుకు వెనకేసుకొస్తున్నారని ప్రశ్న
- చంద్రబాబు పాపాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయన్న జగన్
- మతాలను రాజకీయం కోసం వాడుకోవడం దౌర్భాగ్యం



అమరావతి

తిరుమల పర్యటనను మతం పేరుతో అడ్డుకునేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ తీవ్రంగా స్పందించారు. తన తండ్రి వైఎస్సార్ అనేక సార్లు తిరుమలను దర్శించుకున్నారు. నేను సీఎంగా 5సార్లు శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించా. నా మతమేందో ప్రజలందరికీ తెలుసని అన్నారు. తిరుమల పర్యటన సందర్భంగా నెలకొన్న పరిస్థితులపై తాడేపల్లి నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. తన కులం ఏందో అందరికీ తెలుసని వైసీపీ అధినేత జగన్ అన్నారు. తిరుమల వెళతానని చెబితే... తన మతం ఏందని అడుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంట్లో నాలుగు గోడల మధ్య తాను బైబిల్ చదువుతానని... బయటకు వెళితే హిందూ, ఇస్లాం, సిక్కు సాంప్రదాయాలను తాను గౌరవిస్తానని, అనుసరిస్తానని చెప్పారు. - మిగతా 3లో

## నేడు హైదరాబాద్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

- నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు
- నల్సార్ యూనివర్సిటీ స్నాతకోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముర్ము
- హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు
- ఉదయం తొమ్మిది గంటల నుంచి పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపు
- బేగంపేట నుంచి బొల్లారం వరకు ట్రాఫిక్ మళ్లింపు ఉంటుందన్న అడిషనల్ సీపీ



# నా మతం.. మానవత్వం

-మొదటిపేజీ తరువాయి

తన మతం మానవత్వమని డిక్లరేషన్ లో రాసుకుంటే రాసుకోండని అన్నారు. ముఖ్యమంత్రిగా నాన్నగారు ఐదేళ్లు శ్రీవారి బ్రహ్మోత్సవాలకు పట్టు వస్త్రాలను సమర్పించారని... సీఎంగా తాను కూడా స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించానని చెప్పారు. తన మతం ఏందో వాళ్లకు తెలియదా? నా కులం ఏందో తెలియదా? అని ప్రశ్నించారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వారిని దర్శనం చేసుకుని తాను పాదయాత్రను ప్రారంభించానని... పాదయాత్ర పూర్తయిన తర్వాత తిరుమలకు నడకమార్గంలో వెళ్లి స్వామిని దర్శించుకున్నానని జగన్ చెప్పారు. 15 సార్లకు పైగా తాను తిరుమలకు వెళ్లానని... అలాంటి తనను డిక్లరేషన్ ఇవ్వాలని అడుగుతున్నారని మండిపడ్డారు.

తాను అధికారంలోకి రాకముందు చంద్రబాబు హయాంలోనే చేపట్టిన పాదయాత్ర తిరుమల నుంచే మొదలు పెట్టి, తిరుమలలోనే కాలినడకన స్వామివారిని దర్శించుకున్నానని వెల్లడించారు. అప్పుడు లేని మతం డిక్లరేషన్ ఇప్పుడే ఎందుకని ప్రశ్నించారు. రాజకీయ లబ్ధి కోసం హిందూ ధర్మాన్ని వాడుకోవడం ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న చంద్రబాబుకు సబబేనా అంటూ నిలదీశారు.

మతాలను రాజకీయం కోసం వాడుకోవడం దౌర్భాగ్యమని అన్నారు. తిరుమల పవిత్రతను దెబ్బతీసిన చంద్రబాబును ఎందుకు మందలించడం లేదని బీజేపీ అగ్రనాయకత్వాన్ని ప్రశ్నించారు. చంద్రబాబు చేసిన పాపాన్ని రాష్ట్ర ప్రజల మీద పడకుండా ఉండేందుకు నియోజకవర్గాల్లోని అన్ని గ్రామాల్లో



గుడిల్లో పూజలు చేయాలని వైసీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. నెయ్యి ధరను పెంచి, హెరిటేజ్ సంస్థ నుంచి నెయ్యిని సరఫరా చేసేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని జగన్ ఆరోపించారు. చంద్రబాబు పాపాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయని చెప్పారు. చంద్రబాబే తప్పు చేసి, ఆయనే సిట్ వేస్తారని విమర్శించారు. మాజీ సీఎం అయిన తనకే ఇన్ని ఇబ్బందులు కలిగిస్తే... సామాన్య దళితుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. హిందూయిజం అంటే మానవత్వాన్ని చూపించడమని చెప్పారు.

**ఏపీలో రాక్షస రాజ్యం నడుస్తుంది**

ఏపీలో రాక్షస రాజ్యం నడుస్తుందని వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆరోపించారు. దేవుడి వద్దకు వెళ్లే కార్యక్రమాన్ని అడ్డుకునే మనస్థత్వం నా రాజకీయ జీవితంలో ఎన్నడూ చూడలేదని పేర్కొన్నారు.

దేశంలో ఇలాంటి ఘటనలు జరిగి ఉండదని అన్నారు. జగన్ అనే వ్యక్తి తిరుమల దర్శనానికి వస్తూంటే పోలీసులు వైసీపీకి చెందిన కార్పొరేటర్లు నాయకులకు నోటీసులు ఇవ్వడం ఆశ్చరకరమని దుయ్యబట్టారు . జగన్ పర్యటనకు అనుమతి లేనందున ఇందులో పాల్గొంటే చట్టరీత్యా నేరమని నోటీసులు ఇచ్చారని, . పాల్గొంటే అరెస్టు చేస్తామని నోటీసులు ఇవ్వడం దారుణమన్నారు. ఇది రాక్షసరాజ్యం కాదా అని ప్రశ్నించారు. తన పర్యటనను అడ్డుకోవడానికి చుట్టూ పక్కల రాష్ట్రాల నుంచి బీజేపీ వాళ్లను రమ్మంటున్నారని , ఇది ఎంతవరకు సమంజసమని అన్నారు. తిరుమలలో వేల మంది పోలీసులును మోహరించారని ఆరోపించారు. రాష్ట్రంలో పరిస్థితుల నుంచి టాపిక్ డైవర్టు చేయడానికి తిరుపతి లడ్డూ అంశమని చంద్రబాబు తెరపైకి తీసుకొచ్చారని పేర్కొన్నారు. ఈ ఆరోపణలు ఒక్కొక్కటి అబద్ధమని తెలుస్తుండడంతో లడ్డూ వ్యవహారం నుంచి తప్పించుకోవడానికి డిక్లరేషన్‌ను తెరమీదకు తీసుకువచ్చారని విమర్శించారు. రాజకీయ దుర్బుద్ధితోలడ్డూల తయారీ జంతువుల కొవ్వును కలిపారని, కల్తీ ప్రసాదాన్ని భక్తులు తిన్నంట్లుగా భయాందోళనలు సృష్టించారని ఆరోపించారు. ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి అబద్ధాలు, అసత్యాలు మాట్లాడుతున్నారని, తిరుమల పవిత్రతను దెబ్బతీస్తున్నారని మండిపడ్డారు.

# దసరా తరువాత ఏపీకి కుంకి ఏనుగులు

-మొదటిపేజీ తరువాయి

ఈశ్వర్ కండ్రే, ఇరు రాష్ట్రాల అధికారులు పాల్గొన్నారు.

**కుంకీ ఏనుగుల ద్వారా...**

ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. పంట పొలాలను ఏనుగులు విధ్వంసం చేస్తున్నాయని.. గిరిజన ప్రాంతాలలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ఈ విషయాలను సీఎం చంద్రబాబుకు కూడా వివరించానన్నారు. కర్నాకటలో కుంకీ ఏనుగుల ద్వారా వాటిని నివారించవచ్చని గుర్తించామన్నారు. సీఎం ఆదేశాలతో కర్నాటక ప్రభుత్వంతో చర్చలు చేశానని.. విధాన్ సౌధకు వెళ్లి అక్కడ అధికారులు, ప్రభుత్వంతో మాట్లాడినట్లు చెప్పారు. సీఎం సిద్దరామయ్యను కూడా కలిసి కోరగానే మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు.

**ఇదే ప్రథమం..**

దేశంలో ఎక్కడా జరుగని విధంగా అటవీశాఖపై ఇరు రాష్ట్రాలు ఒప్పందాలు చేసుకున్న దాఖలాలు లేవని వెల్లడించారు. ఆరు అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. ఏపీ, కర్ణాటక, కేరళ, తమిళనాడు ఎలిఫెంట్ కారిడార్ ఏర్పాటుకు నిర్ణయించామని, మావటి, కావటిలకు శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేసి వారిలో సామర్థ్యాన్ని పెంచనున్నామని వివరించారు.

"నేను చెప్పిన సమస్యలపై వారు స్పందించిన తీరుకు ధన్యవాదాలు. ఈశ్వర్ కండ్రే కూడా ఎం.ఓ.యూ చేసుకుందామని ప్రతిపాదించారు. అటవీశాఖలో ఇరు రాష్ట్రాల మధ్య ఎం.ఓ.యూలు తీసుకోవడం ఇదే ప్రథమం.



ఆరు అంశాలపై ఈ ఒప్పందాలు నేడు చేసుకున్నాం. మనకు ఏనుగులు సంఖ్య ఎక్కువ.. వాటిని ఎలా ఎదుర్కోవాలని ఆలోచన చేశాం. మావటీలు, కావటీలకు శిక్షణ, సామర్థ్యం పెంచేలా ఏనుగుల శిబిరాలను ఏర్పాటు చేస్తున్నాం. కుంకీ ఏనుగులను దసరా తర్వాత ఇక్కడకు తీసుకు వచ్చేందుకు ఏర్పాట్లు చేస్తాం. మానవ ఏనుగుల సంఘర్షణ తగ్గించేందుకు కుంకీ ఏనుగులను వినియోగిస్తాం. ఏనుగు శిబిరాల సంరక్షణకు పోషకాహారం, ఆరోగ్యం కోసం నాలెడ్జ్ ట్రాన్స్ పర్స్ అందిస్తాం. ఇంటర్ స్టేట్‌ల కోఆర్డినేషన్ ల ద్వారా ఎర్రచందనం, శ్రీగంధం చందనం స్మగ్లింగ్‌ను అడ్డుకుంటాం. ఇలాంటి ఎం.ఓయూ గత వైసీపీ ప్రభుత్వం చేసి ఉంటే... తరలిపోయిన ఎర్ర చందనం మనకు తిరిగి వచ్చేది" అని పేర్కొన్నారు.

**ఐటీ పనితీరు అద్భుతం...**

కర్నాటకలో ఐటీ పనీతీరు చాలా అద్భుతంగా ఉందని కొనియాడారు. ఒక చెట్టు పడిపోయినా, ఆక్రమణలు గురైనా వెంటనే యాప్‌లో చూసే వీలుందన్నారు. ఆ టెక్నాలజీని కూడా రాష్ట్రానికి తీసుకువస్తున్నామని తెలిపారు. కర్నాటకలో ఎకోటూరిజం ద్వారా ఉద్యోగాలు ఎక్కువ అని.. చంద్రబాబు కూడా దీనిపై ఇప్పటికే చర్చించారన్నారు. అక్కడ పని విధానాన్ని పరిశీలించి.. ఇక్కడ కూడా అమలు చేస్తామని వెల్లడించారు. రెండు రాష్ట్రాల ఉన్నతాధికారులు ఆధ్వర్యంలో వీటి అమలు పర్యవేక్షణ జరుగుతుందన్నారు. ఈ ఎం.ఓయూని ముందుకు తీసుకు వెళ్లడానికి స్వాతంత్ర్య సమరయోధుడు భీమన్న కుమారుడు కీలకంగా వ్యవహరించారని చెప్పారు.

**కర్నాటక సీఎంకు ధన్యవాదాలు...**

కర్నాటకలో కాంగ్రెస్, ఏపీలో కూటమి ప్రభుత్వాలు ఉన్నాయన్నారు. రెండు విభిన్న ప్రభుత్వాలు ఉన్నా.. ఈ ఒప్పందాలు ప్రజల అవసరాల కోసం చేసుకున్నామని తెలిపారు. పార్టీలు వేరైనా.. ప్రజల సమస్యల పరిష్కారానికి ముందుకు వచ్చినందుకు కర్నాకట సీఎం సిద్దరామయ్య, ఈశ్వర్ కండ్రేకు ధన్యవాదాలు తెలియజేశారు. కోట్ల విలువైన ఎర్ర చందనం ఏపీ నుంచి రవాణా చేస్తుండగా కర్నాటకలో పట్టుకున్నారన్నారు. తమిళనాడు ప్రభుత్వంతో కూడా మాట్లాడి... ఎర్రచందనం అక్రమ రవాణాను పూర్తిగా నిరోధిస్తామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

# అన్యమతస్తులను టీటీడీలోకి తీసుకోవద్దని చెప్పినా జగన్ వినలేదు

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రస్థాయి సమావేశం ఇవాళ(శుక్రవారం) జరిగింది. బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి ఆద్వర్యంలో జరిగిన స మావేశంలో పలువురు ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దగ్గుబాటి పురంధేశ్వరి మాట్లాడుతూ... ఏపీలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉచిత ఇసుక విధానాన్ని ప్రజల కోసం అమలు చేస్తోందని దగ్గుబాటి పురంధేశ్వరి తెలిపారు.

నేడు ఏపీలో ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో మంచి పాలన సాగుతుందని అన్నారు. 13 జిల్లాల్లో వైసీపీ నేతలకు నచ్చిన వారికి ఇసుక రీచ్‌లు కట్టబెట్టి దోపిడీ చేశారని దగ్గుబాటి పురంధేశ్వరి ఆరోపించారు. జగన్ ప్రభుత్వంలో జరిగిన అవినీతిని ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని అన్నారు. బీజేపీ ప్రజల పక్షాన నిలబడుతుందని.. వారి కోసం కార్యకర్తలు, ఎన్డీఏ కూటమి నేతలు కలిసి నడవాలని పిలుపునిచ్చారు. కేంద్ర బడ్జెట్‌లో కూడా ఏపీ అభివృద్ధికి మోదీ ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని చెప్పారు. పోలవరం నిర్మాణం కూడా పూర్తి చేసి, రైతుల కల నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై కొంతమంది రాద్ధాంతం చేస్తున్నారని దగ్గుబాటి పురంధేశ్వరి మండిపడ్డారు. స్టీల్ పాంట్‌ను లాభాల బాటలో ఎలా నడిపించాలనే దానిపై ఇటీవల సీఎం చంద్రబాబు కూడా సమీక్ష చేశారని దగ్గుబాటి పురంధేశ్వరి గుర్తుచేశారు. ఇప్పుడు ఉన్న భాగస్వామ్యాన్ని అదే విధంగా



కొనసాగిస్తూ.. లాభాల్లో నడిచేలా కార్యాచరణ రూపొందిస్తామని దగ్గుబాటి పురంధేశ్వరి స్పష్టం చేశారు. గతంలో అభివృద్ధి పుల కోసం కేంద్ర ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వాన్ని భూమిని కేటాయించాలని అడిగితే నిరుపయోగమైన భూమిని ఇచ్చారని అన్నారు. కానీ నిందలు మాత్రం కేంద్ర ప్రభుత్వంపై వేసి జగన్ తప్పుకున్నారని ధ్వజమెత్తారు. ప్రైవేటీకరణ పేరుతో జగన్ ప్రభుత్వం చేసిన అసత్యాలను తిప్పి కొట్టాలని దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు. చంద్రబాబు సీఎంగా బాధ్యతలు చేపట్టిన వెంటనే భూమిని కేటాయించారని చెప్పారు. గ్రామాలు అభివృద్ధి చెందకుండా నిధులను జగన్ ప్రభుత్వం దారి మళ్లించిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 13వేల పైబడి పంచాయతీల్లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఒకే సమయంలో గ్రామసభలు నిర్వహించారని దగ్గుబాటి


పురంధేశ్వరి ప్రశంసించారు. ఏపీలో ప్రతి గ్రామం అభివృద్ధి చెందేలా కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తామని ప్రకటించిందని దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు. సర్పంచ్‌లను ఉత్తవ విగ్రహాలుగా మార్చాలని జగన్ కుట్ర చేశారని మండిపడ్డారు. మద్యంపై జరిగిన అవినీతి పైనా బీజేపీ పెద్ద ఎత్తున పోరాటం చేసిందని చెప్పారు. నాణ్యత లేని మద్యం, డిజిటల్ పేమెంట్ల ద్వారా వైసీపీ ప్రభుత్వం మద్యం వ్యాపారిగా మారిందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ విధానానికి స్వస్తి పలికి.. కొత్త విధానం అమల్లోకి తెస్తుందని దగ్గుబాటి పురంధేశ్వరి తెలిపారు. ఏపీ అభివృద్ధికి అన్ని విధాలా కేంద్రం పూర్తిగా సహకారం అందిస్తుందని తెలిపారు. రాజధాని నిర్మాణం, పోలవరం, వంటి అంశాల్లో కేంద్రం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఇలాంటి ఎన్నో అంశాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి అవగాహన కల్పించాలని అన్నారు. అవినీతి రహిత పార్టీగా బీజేపీకి దేశ వ్యాప్తంగా పేరు ఉందని దగ్గుబాటి పురంధేశ్వరి తెలిపారు. బీజేపీ పార్టీలో చేరేలా ప్రజలను కూడా చైతన్య పరచాలని సూచించారు. సభ్యత్వ నమోదుకు రెండు వారాల వ్యవధి ఉందని.. ఈ నేపథ్యంలో సభ్యత్వాలను మరింతగా పెంచేలా బీజేపీ నేతలు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఇప్పటికి 12లక్షల సభ్యత్వాలను పూర్తి చేశామని.. ఈసంఖ్య మరింతగా పెంచేలా అందరూ కలిసి పని చేయాలని దగ్గుబాటి పురంధేశ్వరి కోరారు.

## నేడు హైదరాబాద్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము...

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రేపు (సెప్టెంబరు 28) హైదరాబాద్ రానున్నారు. నల్సార్ యూనివర్సిటీ 21వ స్నాతకోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. రాష్ట్రపతి రాక నేపథ్యంలో నేడు నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేస్తున్నారు. ఈ మేరకు అదనపు సీపీ (ట్రాఫిక్) విశ్వప్రసాద్ వెల్లడించారు. శనివారం ఉదయం 9 గంటల నుంచి బేగంపేట, హెచ్‌పీఎస్, పీఎన్‌టీ జంక్షన్, రసూల్‌పురా, సీటీవో ప్లాజా, టివోలీ, కార్ఖానా, తిరుమలగిరి, లోతుకుంట, బొల్లారం రాష్ట్రపతి నిలయం ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపు ఉంటుందని తెలిపారు. నిన్న బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో పోలీస్, రెవెన్యూ, ఆర్ అండ్ బీ, వైద్య ఆరోగ్యశాఖ, అగ్నిమాపక, అటవీ, విద్యుత్, తదితర శాఖల ఏర్పాట్లపై కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సమీక్ష నిర్వహించారు. రోడ్లపై ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కాకుండా భద్రతా ఏర్పాట్లు, బందోబస్తును పర్యవేక్షించాలన్నారు. అనంతరం రాష్ట్రపతి నిలయంలో ఏర్పాటు చేసిన 8 రాష్ట్రాలకు సంబంధించిన స్టాళ్లను, 4 ఫుడ్ కోర్టులను, మీడియా సెంటర్‌ను, ఇతర స్టాల్స్‌ను పరిశీలించారు.

## ఆ నిబంధనలు పాటించాల్సిందే

-మొదటిపేజీ తరువాయి



చెప్పలేదని, ర్యాలీలు, జనసమీకరణలు చేయవద్దని మాత్రమే చెప్పామని వివరించారు. తిరుమలకు వెళ్లవద్దని ఎవరైనా నోటీసులు ఇచ్చారా? వెల్లడించాలని డిమాండ్ చేశారు. తిరుపతిలో పోలీసు యాక్ట్ 30 అమల్లో ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నామని చంద్రబాబు వెల్లడించారు. నెయ్యి కల్తీ జరగలేదని పదేపదే అబద్దాలు ఆడుతూ భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ హయాంలో టెండర్లలో ఉన్న నియమ నిబంధనలు మార్చి రివర్స్ టెండర్లు పిలవడంలో ఉన్న తిరకాసు ఏమిటని ప్రశ్నించారు. తక్కువ ధరకే టెండర్ ఇచ్చి నాసిరకం లేని నెయ్యిని సరఫరా చేసి అపవిత్రం చేశారని ఆరోపించారు. వైసీపీకి రాజకీయ పార్టీకి ఉండవలసిన లక్షణాలు లేవు. హుందాతనం లేదు. రాజకీయాల్లో ఉండే అర్హతలేదని ఆరోపించారు. సీఎం చట్టాలను, సంప్రదాయాలను గౌరవించడంలో మొదటివ్యక్తిగా ఉండాలని సూచించారు. కలియుగ వైకుంఠమైన తిరుమల శ్రీవారి ఆలయం కోట్ల మంది హిందువుల అతిపెద్ద పుణ్యక్షేత్రమని సీఎం చెప్పారు. ఈ దివ్యక్షేత్రం మన రాష్ట్రంలో ఉండడం మన అందరి అదృష్టమని అన్నారు. ఏడుకొండలవాడి పవిత్రతను కాపాడేందుకు, భక్తుల మనోభావాలను పరిరక్షించేందుకు తమ ప్రభుత్వం ఎప్పుడూ అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని చెప్పారు. తిరుమల దర్శనానికి వెళ్లే ప్రతి భక్తుడు అత్యంత నియమనిష్ఠలతో, శ్రద్ధాసక్తులతో స్వామివారిని కొలుస్తారని అన్నారు.

భక్తులు అత్యంత పవిత్రంగా భావించే ఈ క్షేత్ర పవిత్రతను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైనా ఉందని ముఖ్యమంత్రి చెప్పారు. శ్రీవారి సన్నిధికి వెళ్లే ప్రతి ఒక్కరూ ఆలయ నియమాలను, ఆగమశాస్త్ర ఆచారాలను, టీటీడీ నిబంధనలను తప్పక పాటించాలని కోరుతున్నానని అన్నారు. భక్తుల మనోభావాలకు, ఆలయ ఆచారాలకు భిన్నంగా ఎవరూ వ్యవహరించవద్దని విజ్ఞప్తి చేస్తున్నానని చెప్పారు. 'ఓం నమో! శ్రీ వెంకటేశాయ నమః' అని ట్వీట్ చేశారు.

## హిందూయేతరుల కోసం బోర్డుల ఏర్పాటు



**అమరావతి :** తిరుమలలో శ్రీవారి దర్శనం కోసం వచ్చే భక్తుల కోసం టీటీడీ మరో సంచలన నిర్ణయం తీసుకుంది. వెంటనే దానిని అమలు చేస్తూ తిరుమల లోని ముఖ్య వీధుల్లో బోర్డులను ఏర్పాటు చేశారు. వైసీపీ పాలనలో లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడారన్న చంద్రబాబు చేసిన ఆరోపణలతో తిరుమల పవిత్రత దెబ్బతిందని వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ ఆరోపించారు. స్వయాన ముఖ్యమంత్రి ఆరోపణలతో తిరుమలకు కలిగిన అపవిత్రత నుంచి ఆలయానికి, రాష్ట్ర ప్రజలకు మేలు కలుగాలని కోరుతూ పాప ప్రక్షాళన కోసం జగన్ శనివారం తిరుమలలో స్వామివారి దర్శనానికి నిశ్చయించారు. అయితే కొందరూ ఇతర మతస్థుడంటూ విమర్శిస్తూ జగన్ తిరుమలకు వస్తే అడ్డుకుంటామని బీజేపీతో పాటు ధార్మిక సంఘాలు హెచ్చరించాయి. తిరుమలకువస్తే డిక్లరేషన్ మీద సంతకం పెట్టాల్సిందే నంటూ డిమాండ్లు రావడంతో స్పందించిన టీటీడీ హిందూయేతరుల కోసం తిరుమలలో ప్రత్యేకంగా బోర్డులను ఏర్పాటు చేసింది. అన్యమతస్థులు పాటించాల్సిన నియమ నిబంధనలు తెలుపుతూ వైకుంఠం కాంప్లెక్స్, ఏటీసీ సర్కిల్, గోకులం గెస్ట్‌హౌస్‌ల వద్ద బోర్డులను నెలకొల్పింది. అయితే ఏర్పాటు చేసిన కొన్ని గంటల్లోనే వైకుంఠం కాంప్లెక్స్ మినహా మిగతా అన్ని చోట్ల వాటిని తొలగించారు.

## రెండు నెలలైనా విచారణకు ఎందుకు ఆదేశించలేదు

-మొదటిపేజీ తరువాయి



సమాధానమిచ్చారు. "రూల్స్ అప్లైడ్ ఫర్ ఆల్ పీపుల్" అని ఏపీసీసీ చీఫ్ వ్యాఖ్యానించారు.

**సాక్షాలు ఉన్నా.. చర్యలేవి...**

రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు , డిప్యూటీ సీఎం పవన్ పశ్చాత్తాప దీక్ష , మాజీ సీఎం జగన్ ప్రక్షాళన దీక్షలు చేస్తున్నారని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... ఒకరిపై పోటీ పడి నీచ మైన మత రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. జగన్ సర్కారు తిరుమల లడ్డూను కల్తీ చేసిందని ఆరోపించారు. వైసీపీ హయాంలో మార్కెట్ కంటే తక్కువకే జగన్ సర్కారు నెయ్యి కొనుగోలు చేసిందన్నారు. లడ్డూలకు వాడే నెయ్యిలో జంతు కొవ్వులు ఉన్నాయని ల్యాబ్‌లోనూ నిర్ధారించారని తెలిపారు. నెయ్యి కల్తీ జరిగిందనే విషయం చంద్రబాబుకు తెలుసని.. సాక్ష్యాలు, రిపోర్టులు ఉన్నా చంద్రబాబు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.

**బీజేపీ ఉద్దేశమదే...**

హిందూ మతంపై దాడి అని బీజేపీ మాట్లాడుతోందని... చర్చిలు, మసీదుపై దాడి జరిగితే ఇలాగే ఉంటారా అని పవన్ దుర్మార్గంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మత విద్వేషాలు పెంచే ఆలోచన కూటమి నేతలకు ఉందా అంటూ ఏపీసీసీ చీఫ్ నిలదీశారు. మతాలను రెచ్చగొట్టడమే బీజేపీ ఉద్దేశమని వ్యాఖ్యలు చేశారు. రాజకీయ లబ్ది కోసం కావాలనే రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం భావ్యం కాదన్నారు. కేంద్ర మంత్రులు కూడా బాధ్యతారాహిత్యంగా మాట్లాడటం సరైంది కాదన్నారు. సెంటిమెంట్ దెబ్బతీసేలా మాట్లాడుతున్నప్పటికీ ప్రధాని మోదీ కనీసం ఎందుకు స్పందించడం లేదని అడిగారు. కనీసం సీబీఐ విచారణ జరగాలని మోదీకి ఎందుకు అనిపించలేదని ప్రశ్నించారు.

**సీజేఐకి లేఖ రాశా..**

రెండు నెలలైనా విచారణకు ఎందుకు ఆదేశించలేదన్ని ప్రశ్నల వర్షం కురిపించారు. హిందూ మతంపై నిజంగా కుట్ర జరిగితే సీబీఐ దర్యాప్తులో తేలేది కదా అని అన్నారు. రెండు నెలల ముందే సిట్ వేసి ఉంటే రచ్చ జరిగేదే కాదు కదా అని అన్నారు. చంద్రబాబు, పవన్, జగన్ అంతా కలసి నీచరాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో మతోన్మాద చర్యలు అవసరం లేదన్నారు. తిరుమల వ్యవహారంలో సవాళ్లు, దీక్షలు,ప్రమాణాలు అవసరం లేదన్నారు. తిరుమల లడ్డూ కల్తీ ఘటన విషయమై ప్రజలకు నిజం తెలియాలన్నారు. తిరుమలలో మళ్లీ తప్పు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ వ్యవహారంపై పీసీసీ అధ్యక్షురాలిగా సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాసినట్లు తెలిపారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై సుమోటోగా తీసుకుని విచారణ జరపాలని సీజేఐని కోరామన్నారు.

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# నిబంధనలు పాటిస్తేనే తిరుమల ఆలయ ప్రవేశం

## రాష్ట్ర దేవాదయశాఖ మంత్రి ఆనం



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 27)

తిరుమల ఆగమ శాస్త్రాలు, టిటిడి నిబంధనలను తప్పకుండా అమలు చేసి తీరుతాం అన్యమతస్థులు ఎవరైనా వెంకటేశ్వరస్వామి పై విశ్వాసం ఉందని, మత విశ్వాసాలను గౌరవిస్తున్నట్లు.. డిక్లరేషన్ ఇచ్చి మాత్రమే ఆలయంలోనికి ప్రవేశించాలనీ గత ఐదేళ్లలో టిటిడిని వైకాపా నాయకులు భ్రష్టు పట్టించారనీ నిబంధనలను తుంగలో తొక్కి టిటిడి ప్రతిష్ఠ అపవిత్రం చేశారు. గతంలో డిక్లరేషన్ విధానం పాటించలేదని.ఇప్పుడు ఎందుకని చెప్పడానికి వైకాపా నాయకులకు, గతంలో పనిచేసిన టీటీడీ బోర్డు చైర్మన్‌కు సిగ్గుండాలి. మీలా కాకుండా టీటీడీ ఆగమ శాస్త్రాలను, హిందూ ధర్మాన్ని గౌరవిస్తూ తమ ప్రభుత్వం కచ్చితంగా చట్టప్రకారం నిబంధనలు అమలుచేస్తుందినీ, గతంలో వెంకటేశ్వరస్వామిపై విశ్వాసం ఉందని డిక్లరేషన్ ఇచ్చి స్వామిని దర్శించుకున్న భారత రాష్ట్రపతి అబ్దుల్ కలాం, కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ కంటే వైకాపా నాయకులు గొప్పవారా...లేక ఏమైనా అతీతులా? విదేశీయులు సైతం డిక్లరేషన్ నిబంధనలు పాటిస్తున్నారు..ఇప్పటికే తిరుమలలో జరిగిన లడ్డూ అపవిత్రతపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సిట్ విచారణకు ఆదేశించారు.ఏడుగురు ఉన్నత అధికారులతో విచారణ కొనసాగుతుంది. మహా శాంతి హోమాలు, ఆలయాల శుద్ధి, సంప్రోక్షణతో ఆలయానికి పవిత్రత చేకూర్చాం. స్వచ్ఛమైన నెయ్యి, ఆహార పదార్థాలతో లడ్డూ తయారీకి చర్యలు చేపట్టాం. తిరుమల పవిత్రత కాపాడడం, ఆగమ శాస్త్రాలు, సనాతన హైందవ ధర్మాలను పాటించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని తెలిపారు.



# కందులకు చెడ్డపేరే అధికారుల లక్ష్యం

**అధికారం టీడీపీదే.... పై చేయి మాత్రం వైసీపీదే**

**అధికారుల్లో ఇంకా వదలని వైసీపీ మత్తు**

**ఎమ్మెల్యేకు మాయమాటలు చెబుతున్న అధికారులు**

**పలు శాఖల్లో గతంలో ఆర్థిక లావాదేవీలు నడిపిన వారే నేడు పెత్తనం**

**కొత్తగా ఎమ్మెల్యే సిఫారసుతో వచ్చిన వారి తీరు కూడా అంతే**

**టీడీపీ వారికి రూల్స్.....ఇతరులకు నో రూల్స్....**

**ఇదీ పొదిలిలో అధికారులు తీరు... తెన్నూ...!!**

(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, సెప్టెంబర్ 27)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి చెడ్డపేరు తేవడమే లక్ష్యంగా పొదిలి మండలంలో పలువురు అధికారుల వ్యవహారశైలి ఉంది. గడిచిన వంద రోజుల్లో అధికారుల తీరు...తెన్నూ ఒక సారి పరిశీలిద్దాం...!పదేళ్ళకు పైగా మార్కాపురం నియోజకవర్గంలో ప్రతిపక్షానికి పరిమితమైన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి ఎంతో కష్టపడి జరిగిన ఎన్నికల్లో (తరువాయి 4లో...)



# నిండు కుండలా నీరున్నా...నిరుపయోగం...!

**మరమ్మతుల పేరుతో కోట్లు ఖర్చు చేసిన ఫలితం శూన్యం**

**కాంట్రాక్టర్లకు, అధికారులకు వరంగా మారిన**

**ముటుకుల సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్**

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్చార్జి, సెప్టెంబర్ 27)

ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాల్లో సురక్షిత జలాలను అందించే ఉద్దేశ్యంతో 2008లో అప్పటి ప్రభుత్వం పుల్లలచెరువు మండలంలోని ముటుకుల గ్రామంలో 16.90 కోట్లతో రక్షిత మంచినీటి ప్రాజెక్టును నిర్మించారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఎర్రగొండపాలెం, త్రిపురాంతకం, పుల్లల చెరువు మండలాల్లోని 44 గ్రామాలకు నీరందించాల్సి ఉంది.అయితే నిర్మాణంలో లోపాలు ,నాణ్యత ప్రమాణాలు పాటించక పోవడంతో పథకం మూన్నాళ్ళ ముచ్చటగా మారింది. నాటి నుండి నేటి వరకు లక్ష్యం ఎండమావిగా మిగిలింది. తరచూ పైప్ లైన్ పగిలిపోవడం, సంపుల్లో సమస్యలు తలెత్తడం,ఫిల్టర్ బెడ్లు లో ఆటంకాలు... దీనికంటే అధికంగా సంబంధిత శాఖాధికారులఅవినీతి, నిర్లక్ష్యం కారణంగా ఈ ప్రాజెక్ట్ పాలకులకు, ప్రజా ప్రతినిధులకు పాడి ఆవులా మారింది.పథకం ప్రారంభించి యేండ్లు పూర్తి అవుతున్నా రక్షిత జలాల సరఫరా నామ మాత్రమే అన్నట్లు సాగుతోంది.పథకం పేరుకే అన్నట్లుగా మారింది. నిత్యం మరమ్మతులకు గురవుతున్నాయి.

**నిర్వహణ పేరుతో కోట్ల వ్యయం :** కాగా తరచుగా మరమ్మతులకు గురవుతున్న ఈ పథకానికి నిర్వహణ పేరుతో కాంట్రాక్టర్లుకు కాసుల వర్షం కురుస్తోంది.ఇప్పటికే కోట్ల రూపాయలు నిర్వహణ, వేతనాలకే ఖర్చు చేసినట్లుగా నివేదికలు చెబుతున్నాయి. కానీ నీటి సరఫరా పేరుకే.....

**అసలేం జరిగిందంటే..... :** 2008లో నిర్మించిన ఈ త్రాగునీటి పథకం లోపాల పుట్టగా మారింది. ఈ లోపాలపై అప్పటి వై. పాలెం ఎమ్మెల్యే ఆదిమూలపు సురేష్ పాదయాత్ర చేశారు. అధికారుల నిర్లక్ష్యాన్ని ఎండగట్టారు. లోపాల మయమైన త్రాగునీటి ప్రాజెక్టు ను సందర్శించి జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని అప్పట్లో ఎమ్మెల్యే గా ఉన్న సురేష్ డిమాండ్ చేయగా... పాదయాత్రకు అనూహ్య స్పందన లభించింది.

అధికార పార్టీ ఎమ్మెల్యే గా ఉన్న ఆయన అధికారుల పాత్రపై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. (తరువాయి 4లో...)



# దేశాభివృద్ధికి పర్యాటక రంగం అభివృద్ధి ఎంతో అవసరం

## కలెక్టర్ తమీమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 27)

ప్రపంచ వ్యాప్తంగా అన్నీ దేశాలు పర్యాటక రంగం పై ప్రత్యేక దృష్టి సారించడంతో, ఈ రంగం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, నేడు పర్యాటక రంగంలో ఉపాధి అవకాశాలు విస్తృతంగా కలుగుతుందని, విద్యార్థులు ఈ రంగానికి సంబంధించిన నైపుణ్యాన్ని విద్యార్ధి దశ నుండే పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా విద్యార్థులకు సూచించారు. శుక్రవారం ఉదయం ఒంగోలు ఆంధ్ర కేసరి విద్యా కేంద్రంలో నిర్వహించిన ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా పాల్గొని, జ్యోతి ప్రజాల్వన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యాటక రంగం ప్రాధాన్యతను దృష్టిలో వుంచుకొని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 27వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా పర్యాటక దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ రోజు పర్యాటక దినోత్సవాన్ని విద్యార్థుల మధ్య జరుపుకోవడం ఎంతో సంతోషంగా వుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అన్నీ దేశాలు పర్యాటక రంగం పై ప్రత్యేక దృష్టి సారించడం తో, ఈ రంగం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. నేడు పర్యాటక రంగంలో ఉపాధి అవకాశాలు కలుగుచున్నవని, విద్యార్థులు ఈ రంగానికి సంబంధించిన నైపుణ్యాన్ని విద్యార్ధి దశ నుండే పెంపొందించుకోవాల్సిన అవసరం వుందన్నారు. ప్రతి విద్యార్ధి తను వున్న ప్రదేశంలో, జిల్లాలో, రాష్ట్రంలో, దేశంలో ఏ ఏ పర్యాటక ప్రదేశాలు వున్నాయి,వాటి విశిష్టత ఏమిటి (తరువాయి 4లో...)

# పెండింగ్ కేసులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

**మహిళలపై జరిగే నేరాలు, పోక్సో కేసుల్లో**

**దర్యాప్తు వేగవంతం చేసి బాధితులకు న్యాయం చేకుర్చాలి**

**ప్రాపర్టీ నేరాల కట్టడి, నిందితుల గుర్తింపు,**

**రికవరీకి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చెయ్యాలి**

**పోలీసు శాఖ సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్**

**ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు,**

**సిబ్బందిని అభినందించిన ఎస్పీ**

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 27)

పెండింగ్‌లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు దర్యాప్తు వేగవంతం చేయాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలతో శుక్రవారం ఎస్పీ ఏ ఆర్ దామోదర్ జిల్లా పోలీసు కార్యాలయంలో నెలవారీ నేరసమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు, ఎన్ డిపిఎస్, ఎస్సీ, ఎస్టీ, పోక్సో, రేప్, (తరువాయి 4లో...)





# పెండింగ్ కేసులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి






రోడ్డు ఆక్సిడెంట్, పెండింగ్ ఎన్‌బిడబ్ల్యుఎస్ మరియు ఇతర కేసులతో పాటు డిపిఓలో వివిధ పెండింగ్ రిప్లయ్స్ పై సమీక్షించారు. ఈ సమీక్షా సమావేశంలో ఎస్పీ పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్ కేసుల వివరాలు, అరెస్టు, కేసు దర్యాప్తు తీరుతెన్నులపై సంబంధిత పోలీస్ అధికారులతో ఆరా తీసి, కేసుల ఛేదింపునకు, పరిష్కారానికి, నేర నియంత్రణకు దోహదం చేసే పలు సూచనలు మరియు మెళకువలను అధికారులకు దిశా నిర్దేశాలు చేశారు. పోలీస్ స్టేషన్ల వారీగా యూఐ కేసులు తగ్గించుకోవాలని, వీలైనంత త్వరగా పెండింగ్ కేసులను పరిష్కార దశకు తీసుకురావాలని, అరెస్టులు, చార్జ్ షీట్లు, నాన్ బెయిలబుల్ వారెంట్లు పెండింగ్ లో ఉంచకుండా సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. అదృశ్యం కేసులలో ఏ విధమైన అలసత్వం చూపించకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని, పోక్సో కేసులు మరియు రేప్ కేసులలో దర్యాప్తు వేగాన్ని పెంచాలన్నారు. అదేవిధంగా స్కూల్లు మరియు కాలేజీలో అవేర్నెస్ క్యాంపులు కండక్ట్ చేయాలని, పిల్లలకు బ్యాడ్ టచ్ మరియు గుడ్ టచ్ గురించి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రాపర్టీ నేరాల్లో నిందితులను త్వరగా పట్టుకోని ప్రాపర్టీ రికవరీ శాతాన్ని పెంచాలని, చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచి కట్టడి చెయ్యాలన్నారు. రహదారి ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ ప్రమాదాలు జరగకుండా సైన్ బోర్డ్స్, బారికేడ్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఆక్సిడెంట్ కు సంబంధించిన ఎఫ్ ఏ ఆర్ ఐఏఆర్, డీఏఆర్ రిపోర్ట్స్ ను నిర్ణిత కాలవ్యవధిలో గౌరవ ఎమ్ ఏ సి టి కోర్ట్ కు పంపించాలన్నారు. గంజాయి వంటి నిషేధిత మాదకద్రవ్యాలను రవాణా మరియు విక్రయించే వారిపై చర్యలు తీసుకోవాలని, మాదక ద్రవ్యాలు సేవించడం వల్ల కలిగే దుష్ప్రభావాలు, చట్టపరమైన చర్యల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. సైబర్ క్రైమ్ నివారణకు చర్యలు తీసుకోవాలని మరియు పెండింగ్లో ఉన్న సైబర్ క్రైమ్ కేసుల విచారణను త్వరగా పూర్తి చేయాలని, అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నేరస్తులను గుర్తించి అరెస్టు చేయాలి. సైబర్ నేరాలపై ప్రజలకు ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలియజేశారు. ఎస్సీ, ఎస్టీ కేసులలో విచారణ తొందరగా పూర్తిచేసి, కోర్ట్ లో చార్జిషీట్ లను నిర్ణిత సమయంలో దాఖలు చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. యూనిఫామ్ సర్వీస్ నిర్వహించే ప్రతి సిబ్బంది ఎంతో నియమ నిబంధనలతో విధులు నిర్వర్తించాలని, సిబ్బంది యొక్క ప్రవర్తన సరిగా లేకుంటే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందని, పోలీస్ శాఖపై నమ్మకం పెంపొందించేలా సేవలు అందించాలని సూచించారు. అలాగే రాబోవు దసరా, దీపావళి పండుగలను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా ముందస్తుగానే చర్యలు చేపట్టాలని సూచించారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని అనధికారికంగా బాణసంచా తయారీ, నిల్వలు, రవాణా వంటి వాటిని నియంత్రించి ముందస్తు ప్రమాదాలను నిలువరించే దిశగా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ముందుగా ప్రకాశం జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో జిల్లాలోని పోలీస్ అధికారులకు గౌరవ ఒంగోలు మూడవ అదనపు జిల్లా కోర్ట్ జడ్జి డి.రాములు ఎవిడెన్స్ యాక్ట్, రిలేటింగ్ టు ఇన్వెస్టిగేషన్ గురించి, బాధితుల నుంచి వచ్చే ఫిర్యాదులను స్వీకరణ గురించి, కేసును ఏవిధంగా నమోదు చేయాలి, అరెస్ట్, ప్రాపర్టీ రికవరీ ఏవిధంగా చేయాలి, నేర ఒప్పుకోలు నమోదు నందు పాటించవలసిన జాగ్రత్తలు, చార్జీషీట్ ఎలా తయారు చేయాలనే విషయాలపై అవగాహనా కల్పించి వారికున్న సందేహాలను నివృత్తి చేశారు.

**ప్రతిభకు ప్రశంస**

ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ఎల్లప్పుడు గుర్తింపు లభిస్తుందని జిల్లా ఎస్పీ తెలిపారు. అర్ధవీడు పోలీస్ స్టేషన్ పరిధిలో 2018 లో జరిగిన బాలుడు హత్య కేసులో సమర్ధవంతంగా విధులు నిర్వహించిన ప్రస్తుతం పామూరు సిఐ భీమా నాయక్, ప్రస్తుతం బేస్తవారిపేట ఎస్ఐ రవీంద్రనాథ్‌రెడ్డి, కోర్టు లైజన్ కానిస్టేబుల్ వరదయ్య లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి, ప్రశంసాపత్రాలను అందజేసారు. ఈ నేర సమీక్ష సమావేశంలో ఎఎస్పీ (క్రైమ్) యస్.వి.శ్రీధర్ రావు, ఎఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, డిఎస్పీలు, ఆర్.శ్రీనివాసరావు, లక్ష్మి నారాయణ, నాగరాజు, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఐటి కోర్ సీఐ వి.సూర్యనారాయణ, పోలీస్ లీగల్ అడ్వైజర్ వేణుగోపాల్, సీఐలు, ఆర్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

# కందులకు చెడ్డపేరే అధికారుల లక్ష్యం

తన స్వంత బ్రాండ్ ఇమేజ్‌తో ఒంటిరిగా ప్రతి గడప తొక్కి ఇవే తనకు చివరి ఎన్నికలు అని, తనను గెలిపించాలని ఆయన నేరుగా ఓటర్లను కలిసి వేడుకున్నారు. ఆయన విజ్ఞప్తిని స్వీకరించిన ప్రజలు ఆయనను ఎమ్మెల్యేగా చేశారు. అయితే ఇప్పటి వరకు బాగానే ఉంది. కానీ ఎమ్మెల్యే అయిన తర్వాత కందుల నారాయణరెడ్డికి పార్టీ నేతలకు మధ్య అధికారుల కొంత మేర అగాధం ఏర్పరుస్తున్నారనేది అక్షర సత్యం. అధికారుల్లో ఇంకా వైసీపీ మత్తు వదల్లేదు. గతంలో పొదిలిలోని పలు శాఖల్లో ఆర్థిక లావాదేవీల్లో కీలకంగా వ్యవహరించిన అధికారులే నేడు కూడా పెత్తనం చేస్తున్నారు. ఇదిలా ఉండగా కొత్తగా టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సిఫారసుతో వచ్చిన అధికారులు సైతం పలు విషయాల్లో వైసీపీ వారికే అంతర్గత మద్ధతు పలుకుతూ టీడీపీ వారిని, ఎమ్మెల్యే స్వయంగా చెప్పి సమస్యలు పరిష్కరించాలని చెప్పిన వాటికి అధికారులు రూల్స్ అనే సాకుతో కాలయాపన చేస్తున్నారు. అదే వైసీపీ పార్టీలో తిరిగిన వారికి కొందరికి మాత్రం రూల్స్ ను పక్కన పెట్టి వారు చెప్పిన విధంగా చేస్తున్నారు. ఇప్పటికే పొదిలి మున్సిపాల్టీలో గతంలో మాదిరిగా కాకుండా ఎమ్మెల్యే పలు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అయినా పాత వారు కొంత మేర పెత్తనం చేస్తున్నారనేది వాస్తవం. పట్టణంలో ప్రధానమైన పలు శాఖల్లోనూ ఎమ్మెల్యే మాటలను పెద్దగా పట్టించుకోవడం లేదు కొత్తగా వచ్చిన అధికారులు. కానీ ఎమ్మెల్యే వచ్చినపుడు మాత్రం మీరు ఎంత చెబితే అంత అని జీ హుజూర్ అంటూ బాహాటంగా పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. కానీ ఆచరణలో మాత్రం అందుకు కొంత మేర భిన్నంగా సాగుతోంది పరిపాలన. పొదిలి నగరపంచాయతీలోని శాఖల్లోని పలువురు అధికారుల వ్యవహారంతో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పై ప్రజలు ఆయన పై పెట్టుకున్న నమ్మకాన్ని సన్నగిల్లే విధంగా కొద్ది కొద్దిగా ఇప్పటి నుంచే ప్రారంభించినట్లు కనపడతోంది. ఆదిలోనే ఇలాంటి వాటికి ఫుల్‌స్టాప్ పెట్టకపోతే రాబోయే రోజుల్లో తీవ్ర ఇక్కట్లు పాలుకావడం ఖాయంగా కనిపిస్తోంది. మరి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఈ దఫా పరిపాలనా శైలిలో అనేక మార్పులు చేసుకుంటున్నారు. మరి పొదిలిలోని అధికారుల వ్యవహారం పై ఏ విధంగా చర్యలు చేపడతారో వేచి చూద్దాం....!

# నిండు కుండలా నీరున్నా... నిరుపయోగం...!

**కలెక్టర్ సందర్శన :** ఈ త్రాగునీటి ప్రాజెక్టును గత కలెక్టర్ సుజాత శర్మ, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఈ, డిఇ తదితరులు ఎన్నో మార్లు సందర్శించినా నేటికి పది గ్రామాలకు కూడా నీరు సరఫరా కావడం లేదు.

**మినరల్ నీరు కొనుగోలు...**

ప్రజలు త్రాగునీటిని ఒక్కో బాటిల్ 10 రూపాయలు వెచ్చించి కొనుగోళ్లు చేస్తున్నారు. స్వచ్ఛ నీరు అనే ఉద్దేశంతో తప్పని పరిస్థితుల్లో ఈ నీటిని వాటర్ ప్లాంట్ల ద్వారా పేదలు, అన్ని వర్గాల ప్రజలు కొనుగోలు చేస్తున్న పరిస్థితి నెలకొంది. ఉన్నతాధికారులు స్పందించి ఈ విషయాలపై విచారణ జరిపించాలని ప్రజలు కోరుతున్నారు. శాశ్వతంగా నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రాజెక్టు పై జరిగిన అవినీతిని వెలికితీసి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు ఈ ప్రాజెక్టు నిర్వహణ కోసం కోట్లు ఖర్చు చేసారు. అయినా ప్రయోజనం లేదు. కాంట్రాక్టర్లకు మాత్రం కాసుల వర్షం కురిపిస్తోంది.

# దేశాభివృద్ధికి పర్యాటక రంగం అభివృద్ధి ఎంతో అవసరం





అనేది తెలుసుకోవడంతో పాటు ఆ ప్రదేశాలకు వెళ్ళి చూడాలన్నారు. పర్యాటక ప్రదేశాల్లో పర్యటించు సంధర్భంలో ఆ ప్రాంత విశేషాలు, భాషా, ఆ ప్రాంత సంస్కృతి వంటి ఎన్నో విషయాలు తెలుకోవడం జరుగుతుందని, తద్వారా వారిలో కమ్యూనికేషన్ స్కిల్ పెంపొందదానికి అవకాశం వుంటుందని కలెక్టర్ వివరించారు. ప్రతి విద్యార్థి ప్రతి రోజు న్యూస్ పేపర్ ను చదివేలా అలవాటు చేసుకోవాలని, దానివలన సమాజంలో జరుగుచున్న విషయాలు ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు వీలుంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్ధులకు స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలను ఆమలు చేస్తున్నదని, విద్యార్దులు వాటిని సద్వినియోగం చేసుకొని జీవితంలో నిర్ధేసించుకున్న లక్ష్యాలను సాధించుకోవాలని ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్ధులకు సూచించారు. జిల్లాలో కొత్తపట్నం, పాకల బీచ్ లు ప్రాచుర్యం పొందాయని, బైరవకొన, గుండ్ల బ్రహ్మేశ్వరం, నల్లమల తుమ్మల బయలు ముఖ్యమైన ఎకో పర్యాటక ప్రదేశాలు, గుండ్లకమ్మ,రామతీర్ధ రిజర్వాయర్లు, సింగరాయకొండ, త్రిపురాంతకం, మార్కాపురం దేవాలయాలు మతపరమైన పర్యాటక ప్రదేశాలు వున్నాయని, ఈ పర్యాటక ప్రదేశాలను మరింతగా అభివృద్ది చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా పర్యాటక శాఖాధికారి బెన్వర్ మాట్లాడుతూ పర్యాటక రంగాన్ని ప్రోత్సహించేలా నేడు ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలు పర్యాటక దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుచున్నదన్నారు. వ్యవసాయ రంగం తరువాత ఎక్కువ మందికి ఉపాధి కల్పిస్తున్న రంగం పర్యాటక రంగమన్నారు. పర్యాటకం మరియు శాంతి అనే థీమ్‌తో 2024 ప్రపంచ పర్యాటక దినోత్సవం జరుపుకుంటున్నట్లు తెలిపారు.

ప్రకాశం జిల్లాలో చారిత్రిక దేవాలయాలు, స్మారక చిహ్నాలు, బీచ్ లు, రిజర్వాయర్లు , పర్యావరణ పర్యాటక ప్రదేశాలు ఉన్నాయని, వీటిని పర్యాటక ప్రదేశాలుగా మరింతగా అభివృద్ది చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆర్.ఐ.ఓ సైమన్ విక్టర్, జిల్లా యూత్ కో ఆర్డినేటర్ కమల్ సా, స్టెప్ మేనేజర్ శ్రీమన్నారాయణ, ఆంధ్ర కేసరి విద్యా కేంద్రం ప్రిన్సిపాల్ విజయలక్ష్మి తదితరులు మాట్లాడుతూ, పర్యాటక రంగ ప్రాధాన్యతను, అవసరాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్, ఆంధ్ర కేసరి విద్యా కేంద్రం విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.




# తిరుమల లడ్డూ కల్తీ బాధ్యులు మూల్యం చెల్లించుకోవాల్సిందే

## ఖుష్బూ



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్, 27)

'తిరుమల లడ్డూ గురించి చాలామంది మాట్లాడుకుంటున్నారు. హిందూ మతాన్ని లక్ష్యంగా చేసుకున్నప్పుడు మనల్ని సైలెంట్‌గా ఉండమంటే ఎలా? ఇతర మతాల విషయంలోనూ ఇలానే వ్యవహరిస్తారా? అలాంటి ఆలోచన చేయాలంటేనే చాలామందికి వెన్నులో వణుకు పుడుతుంది. లౌకికవాదం అంటే ప్రతి మతాన్ని గౌరవించడం. అంతేగానీ పక్షపాతంతో వ్యవహరించొద్దు. నేను హిందూ మతంలో పుట్టకపోయినా.. ఈ మతానికి చెందిన వ్యక్తిని పెళ్లి చేసుకున్నాను. నాకు అన్ని మతాలు సమానమే. హిందూ మతాన్ని అవమానించొద్దు.. చులకనగా మాట్లాడొద్దు. దాన్ని అగౌరవపరిస్తే సహించొద్దు. తిరుమల లడ్డూలు కల్తీ చేయడమంటే కోట్లాది మంది ప్రజల మనోభావాలు, విశ్వాసాలు దెబ్బతీయడమే. బాధ్యులు కచ్చితంగా మూల్యం చెల్లించుకోవాల్సిందే. వేంకటేశ్వరస్వామి చూస్తున్నాడు అని ఖుష్బూ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. తిరుపతి శ్రీవారి లడ్డూ ప్రసాదం వివాదం దేశవ్యాప్తంగా చర్చకు దారితీసింది. ఈ విషయంలో రాజకీయ నాయకులు, సినీ ప్రముఖులు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పోస్ట్‌లు పెడుతున్నారు. ఈనేపథ్యంలో ఖుష్బూ కూడా తన అభిప్రాయాన్ని తెలిపారు.


# పవన్ కళ్యాణ్ ఆశయాలతో ముందుకు సాగుదాం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 27)

ఒంగోలులోని రవి ప్రియమాల్‌లో ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు షేక్ రియాజ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరిన కంది రవిశంకర్‌ని మహిళలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కంది రవిశంకర్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయాలతో ముందుకు సాగుదామని, ప్రకాశం జిల్లాలో జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేద్దామని , అందరూ కలిసికట్టుగా పనిచేసి జనసేన పార్టీకి, అధినేత పవన్ కళ్యాణ్‌కి మంచి పేరు తీసుకొచ్చే విధంగా ముందుకు సాగుదాం అని దీనికి అందరూ సహకరించాలని కోరారు.

# సీఎం సహాయ నిధికి రూ.కోటి చెక్కు అందించిన సాగర్ గ్రంధి ఆక్వా ఎక్స్పోర్ట్స్ జివిఆర్ కంపెనీ





(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, సెప్టెంబర్ 27)

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి వరద బాధితుల సహాయ నిమిత్తం కోటి రూపాయల చెక్కును సాగర్ గ్రంధి ఆక్వా ఎక్స్పోర్ట్స్ కంపెనీ ప్రతినిధులు అమరావతిలో శుక్రవారం అందజేశారు. పాత సింగరాయకొండ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఈ కంపెనీ యాజమాన్యం వారు పెద్ద మనసుతో ఆలోచించి మేము సైతం అని ముందుకు వచ్చి కోటి రూపాయల చెక్కును వరద బాధితుల సహాయం కొరకు చెక్కు అందించడం ఎంతో మంచి కార్యక్రమం అన్నారు. గ్రంధి బాలాజీ, గ్రంధి చల్లారావులు రవిచంద్ర ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ సమక్షంలో చెక్కును అందించారు.

# రాజకీయ నాయకుల కన్నా సింగరాయకొండ పోలీసులే మిన్న

## పట్టణంలో రోడ్లమీద వాలి ఉన్న చెట్ల కొమ్మలను తొలగిస్తున్న దృశ్యం
## ప్రజలకు వాహనాలకు శాశ్వత పరిష్కారం
## విశాలవంతంగా ప్రజలకు కనపడుతున్న పట్టణములో రెండు వైపులా ఓ వి రోడు
## సింగరాయకొండ పోలీస్ సేవలు మరువలేమంటున్న ప్రజానీకం



(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, సెప్టెంబర్ 27)

ప్రకాశం జిల్లా సింగరాయకొండ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న మెయిన్ రోడ్డు అనగా కందుకూరు రోడ్డు జంక్షన్ వద్ద నుంచి పాకల రోడ్డు జంక్షన్ వరకు రోడ్లకు ఇరువైపులా పెద్ద పెద్ద వృక్షాలు పూర్తిగా చెట్టు చివరి భాగంలో కొమ్మలు రోడ్ల మీదకి పూర్తిస్థాయిలో విప్పారడంతో అటు వాహనదారులకు ఇటు ప్రజలకు గత కొన్ని సంవత్సరాల క్రితం నుంచి శాపముగా మారింది అని చెప్పడంలో ఎలాంటి సందేహం అక్కర్లేదు అయితే ఇటీవల కాలంలో సింగరాయకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ హజా రత్తయ్య సబ్ ఇన్స్పెక్టర్ బి.మహేంద్ర పట్టణంలోని రోడ్లకు రెండు వైపులా ఉన్న చెట్ల విషయం ప్రజలు వాహనదారులు ఎదుర్కొంటున్న సమస్య పట్ల క్షుణ్ణంగా పరిశీలించారు వెంటనే ఒక నిర్ణయానికి వచ్చిన ఇద్దరు అధికారులు తమ క్రింది స్థాయి సిబ్బందిని వెంటబెట్టుకొని చెట్ల కొమ్మలను తొలగించే ప్రక్రియకు శ్రీకారం శుక్లవారం నాడు చుట్టారు అయితే ఈ నేపథ్యంలో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద నుంచి ప్రారంభించిన ఈ పనులు ఆర్టీసీ డిపో ప్రాంగణం వరకు శుక్రవారం నాడు చెట్ల కొమ్మలను మిషన్తో కటింగ్ చేయించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టి రోడ్ల పక్కన విస్తారంగా ప్రజలు కనిపించే విధంగా క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమానికి పూర్తిస్థాయిలో సీఐఎస్ఐ లు కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నారు. ఈ విషయం గమనించిన సాక్షాత్తు యావత్తు ప్రజానీకం ప్రముఖ రాజకీయ నాయకులు పంచాయతీ అధికారులు మరియు సిబ్బంది



ఇప్పటివరకు కనీవినీ ఎరుగని ఎరుగని రీతిలో సింగరాయకొండ పోలీస్ యంత్రాంగం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం వల్ల శుక్రవారం నాడు పట్టణంలో రోడ్లు విస్తారముగా ప్రజలకు దర్శనమిస్తున్నాయి ఇంతటి సాహసోపేతం చేసిన ఏ ఒక్క పోలీస్ అధికారి గానీ ఏ ఒక్క ప్రభుత్వ అధికారి గాని ఏ ఒక్క రాజకీయ పార్టీలకు సంబంధించిన ప్రజాప్రతినిధులు ఎవరైనా సరే నిన్నటి వరకు పై విషయంపై ఎలాంటి ప్రజాప్రతినిధులైన ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టలేదు నిన్న మొన్నటి వరకు ఒక్క సింగరాయకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ హజా రత్తయ్య సబ్ ఇన్స్పెక్టర్ బి మహేంద్ర వీరు తీసుకున్న నిర్ణయానికి యావత్తు ప్రజలు ప్రత్యేకంగా సింగరాయకొండ పోలీస్ యంత్రాంగం పట్ల మనస్ఫూర్తిగా హర్షం వ్యక్తం చేస్తున్నారు ఈ విషయం గమనించిన పలు రాజకీయ పార్టీ నాయకులు సైతం మాకు రాని ఇలాంటి మంచి ఆలోచన సింగరాయకొండ పోలీస్ అధికారులకు ఈ ఆలోచన రావడం వెంటనే ఆచరణలో పాటించడం చక చక అడుగులు వేయడం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం ఎంతో శుభసూచకమని మండల ప్రజలు పలు రాజకీయ పార్టీ నాయకులు చివరికి పంచాయతీ అధికారులు కూడా పోలీసు యంత్రాంగం పట్ల ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నారు అంతేకాకుండా ఇటు సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం పక్కన అటు సబ్ ఇన్స్పెక్టర్ కార్యాలయం పక్కన పోలీస్ స్టేషన్ సర్కిల్ కార్యాలయం పరిధిలో లోపలి భాగంలో ఉన్న పెద్ద పెద్ద వృక్షాలకు కొమ్మలు మిషన్ శాతం కట్ చేయించి శ్రీకారం చుట్టిన తర్వాత ఇప్పుడు ఈ ప్రాంగణం అంతా చూడముచ్చటగా కనువిప్పుగా దర్శనమిస్తుంది ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో సింగరాయకొండ పోలీస్ వారు చేయాలని ప్రజలకు పోలీసులకు మధ్య ఫ్రెండ్లీ పోలీస్ విధానాన్ని ప్రత్యేకంగా కొనసాగించినట్లయితే నేరాలు ఘోరాలు జరగవని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ఈరోజు సింగరాయకొండ పట్టణం చూస్తుంటే ఒంగోలు పట్టణం గుర్తుకు వస్తుందని సాక్షాత్తు మహిళలు చెప్పుకుంటున్నారు ఈ నిర్ణయం చాలా శుభసూచకమని ప్రజలకు ప్రజలు చెప్పుకుంటున్నారు మరొక ముఖ్య విషయం ఏమిటంటే రోడ్ల పక్కన ఉన్న చిన్న చిన్న చిరు వ్యాపారస్తులు అనగా తోపుడు బండ్లు మీద చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే వారు కూడా సింగరాయకొండ పోలీసులు తీసుకున్న నిర్ణయానికి వారు కూడా పూర్తిస్థాయిలో సహకరించడం ఎంతో సంతోషంగా ఉందని పోలీసు వారు కూడా చెప్పుకుంటున్నారు పై విషయంపై మండల యావత్తు ప్రజానీకం రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు సింగరాయకొండ పోలీస్ యంత్రాంగం పట్ల ప్రత్యేకంగా హర్షం వ్యక్తం చేస్తున్నారు .

# విద్యుత్ సరఫరాలో మంచి సేవలందించాలి



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 27)

గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డిని కంభం నూతన ఏడీగా బాధ్యతలు స్వీకరించిన కేసరి శ్రీనివాసరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల శాలువా వేసి సన్మానించారు. కంభం ప్రాంత ప్రజలకు, రైతులకు ఏ సమస్యలు వచ్చిన వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో కంభం, బెస్తవారిపేట, గిద్దలూరు ఏఈ లు నరసయ్య, ఎస్.ఎస్. రావు, నారాయణ రెడ్డి, శేఖర్‌రెడ్డి, ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్లు మేడం భాస్కర్ రెడ్డి, కాశిరెడ్డి, గోపిరెడ్డి, చేరెడ్డి చిన్న కాశిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి ఆనం



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 27)

అనారోగ్య సమస్యలతో బాధపడుతూ వైద్యం( చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భరోసాగా ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం మంజూరు చేయించి ఆ కుటుంబాలకు ఆర్థిక చేయూతగా రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి శుక్రవారం నగరంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఇరువురు బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసారు.

# టపాసుల గోడౌన్‌ను పరిశీలించిన సంగం సిఐ వేమారెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 27)

చేజర్ల మండలంలోని ఆదురుపల్లిలో ఉన్న టపాసుల గోడౌన్‌ను శుక్రవారం సంగం సీఐ వేమారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన టపాసులో గోడౌన్ వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలపై యజమానులకు సూచనలు చేశారు. అలాగే గోడౌన్ సమీపంలో టపాసులు తయారు చేయడం, పేల్చడం వంటివి చేయకూడదని చెప్పారు. అలాగే గోడౌన్లు ఏర్పాటు చేసేవాళ్లు తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతులు తీసుకోవాలని సూచించారు. అనధికారికంగా దుకాణాలు నిర్వహిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారితోపాటు చేజర్ల ఎస్ఐ ప్రభాకర్, ఏఎస్ఐ నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు

# రెడ్ల మేధో మదన సదస్సు పై సమావేశం



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 27)

ఈ నెల 29న నెల్లూరు పట్టణంలో జరగనున్న రెడ్ల మేధో మదన సదస్సు నిర్వహణకు ప్రణాళికను సిద్ధం చేయడానికి రెడ్ల ఐక్యవేదిక శాశ్వత సభ్యులు అధ్యక్షులు నిర్మల నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో సభను జయప్రదం చేయడానికి చేపట్టాల్సిన అన్ని కార్యక్రమాలపై కూలంకషంగా చర్చించారు. సమావేశ తీర్మానంలో సభకు విచ్చేస్తున్న ప్రఖ్యాత ప్రొఫెసర్ కెపిజే రెడ్డికి, రిటైర్డ్ ఎస్పీ కేవీ రెడ్డికి సమావేశానికి విచ్చేస్తున్న అనేక మంది రెడ్డి పెద్దలకు, మేధావులకు ధన్యవాదములు తెలిపారు. ఈ సమావేశంలో డాక్టర్ బి.వి.రెడ్డి, ప్రతాపరెడ్డి, మల్లికార్జునరెడ్డి, కృపాకర్‌రెడ్డి, హేమంత్‌రెడ్డి, కృష్ణారెడ్డి, సుధారెడ్డి వంటి అనేక మంది పాల్గొన్నారు.

# క్షేత్ర స్థాయిలో రైతు సమస్యలపై దృష్టి సారించాలి

## కలెక్టర్ తమీమ్ అన్సారియా





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 27)

క్షేత్ర స్థాయిలో రైతాంగం ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, వ్యవసాయ, దాని అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, వ్యవసాయ, మత్స్య శాఖ, పశు సంవర్ధక శాఖ, ఉద్యాన వన శాఖ, సెరి కల్చర్, మార్కెటింగ్ తదితర శాఖ అధికారులతో సమావేశమై ఆయా శాఖల ద్వారా అమలు జరుగుచున్న కార్యక్రమాలు, ప్రభుత్వం నిర్ధేశించిన లక్ష్యాలను, సాధించిన ప్రగతిపై శాఖల వారీగా సమీక్షించి పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్భంగా సంబంధిత శాఖల అధికారులు ఆయా శాఖల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలు, లక్ష్యాలను, పురోగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, క్షేత్ర స్థాయిలో రైతాంగం ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు ఆ సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాలన్నారు. పక్షం రోజులకొకసారి వ్యవసాయ మరియు దాని అనుబంధ శాఖల పనితీరును సమీక్షించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ పంట నమోదు, ఈ కేవైసీ వంద శాతం జరిగేలా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రబీ 2024 కు సంబంధించి ప్రణాళికలు సిద్దం చేసుకోవాలని, క్షేత్ర స్థాయిలో రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో వుంచుకోవాలన్నారు. జిల్లాలో ఖరీఫ్ 2024 లో 45 వేల సిసిఆర్ సి కార్డులు కౌలు రైతులకు ఇచ్చేలా లక్ష్యంగా నిర్ణయించగా ఇప్పటి వరకు 42,033 కార్డులు జారీ చేయడం జరిగిందని, మిగిలిన కార్డులు జారీకి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో పొలం బడి కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించడంతో పాటు రైతాంగానికి అవసరమైన సలహాలు సూచనలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో ఏ ప్రాంతంలో ఏ పంట వేసుస్తున్నారు, ఆ పంట సాగులో వారు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇబ్బందులు ఏమిటి తదితర విషయాలతో పూర్తి స్థాయిలో వివరాలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఉద్యాన పంటలను ప్రోత్సహించేలా, పంట విస్తీర్ణం పెరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్, ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా లో మత్స్య, పశు సంపద పై ప్రత్యేక దృష్టి సారించి, సంబంధిత రైతాంగానికి అవసరమైన సూచనలు సలహాలు ఇస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. రైతు పండించిన పంటకు మార్కెట్ లో గిట్టు బాటు కలిగేలా మార్కెటింగ్ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

జిల్లాలో ఎక్కువ శాతం వర్షాధారం పై పంటలు పడుతున్నందున, జిల్లా డ్రిప్ ఇరిగేషన్ విధాన్నాన్ని ప్రోత్సహించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ వ్యవసాయ శాఖ జేడి శ్రీనివాస రావు, పశు సంవర్ధక శాఖ జేడి డా. బేబి రాణి, మత్స్య శాఖ జేడి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి గోపి చంద్, ఎపిఎంఐపి పిడి రమణ, జిల్లా సెరికల్చర్ అధికారి సుజయ్ కుమార్, మార్కెటింగ్, ఎపి సీడ్స్ శాఖల అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉలవపాడు ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పోషణ మహోత్సవ కార్యక్రమాలు

## సీడిపిఓ టి అరుణ



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 27)


మండల కేంద్రమైన ఉలవపాడు ఐసిడిఎస్ ప్రాజెక్టు ఉలవపాడు ప్రాజెక్టు పరిధిలో శుక్రవారం సిడిపిఓ టి.అరుణ ఆధ్వర్యంలో పోషణ మహోత్సవాల కార్యక్రమంలో భాగంగా ఉలవపాడు సెక్టార్‌లోని భీమవరం గ్రామంలో కరేడు సెంటర్ లోని వాకా గ్రామంలో, వీరేపల్లి సెక్టార్ల లోని చాకిచెర్ల గ్రామం యొక్క అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ టి.అరుణ గర్భిణులకు సీమంతాలు నిర్వహించి, బాలింతలకు పౌష్టికాహారం గురించి వివరించారు. పిల్లలకు 7వ నెల నుండి ఎటువంటి ఆహార పదార్థాలు తీసుకోవాలని వివరించారు. స్థానిక ఆహార పదార్థాల ద్వారా కాంప్లిమెంటరీ ఫుడ్ వంటకాలను వండడంపై ప్రదర్శన నిర్వహించారు. అన్ని సెంటర్ల నందు పౌష్టిక మహోత్సవాల షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని అంగన్‌వాడీ కార్యకర్తలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ టి అరుణ, చాకిచెర్ల ప్రెసిడెంట్ వి విజయమ్మ, స్థానిక టిడిపి నాయకులు, సూపర్వైజర్లు కె అంజమ్మ, యం నాగలక్ష్మి, ఏ విజయలక్ష్మి, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



# వైసిపి నాయకులు, కార్యకర్తలు పూజా కార్యక్రమానికి తరలి రావాలి

(షణ్ముఖ వెలుగు, పెద్ద దోర్నాల, సెప్టెంబర్ 27)

మహా ప్రసాదంగా భావించే తిరుమల తిరుపతి లడ్డు ప్రసాద విషయంలో ఆంధ్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసిన పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి, యర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 28న ఉదయం 9:30 గంటలకు (శనివారం) దోర్నాలలోని శ్రీ లక్ష్మి నరసింహాస్వామి ఆలయంలో పూజ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. దోర్నాల మండలములోని ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు నెంబర్లు, సచివాలయ కన్వీనర్లు, బూత్ కన్వీనర్లు, వైసిపి కార్యకర్తలు,అభిమానులు అందరూ పూజా కార్యక్రమంలో పాల్గొనాలని మండల వైసీపీ కన్వీనర్ ఘంటా వెంకట రమణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.



# దత్తాత్రేయ కాలనీలో కమిషనర్ పర్యటన





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 27)**

ఒంగోలు నగరంలో గల 16వ డివిజన్ పరిధిలోని దత్తాత్రేయ కాలనీ కమీషనర్ కె .వెంకటేశ్వరరావు శుక్రవారం పర్యటించారు.

ఈ పర్యటనలో, కాలనీ వాసులు దత్తాత్రేయ కాలనీలోని పలు ముఖ్యమైన సమస్యలను కమీషనర్‌కు తెలిపారు. వాటిలో మొదటిగా కాలనీ గల సుమారు 20 ఇండ్లకు ఇంకను ఇంటి పన్ను వేయలేదు, ఆ పన్నుని తొందరగా వేపించాలసిందిగా, అలానే ఇంటిపన్ను కడుతున్న వారి పేరు పన్ను రసీదు నందు వచ్చేలా చూడాలని కోరారు. దీనికి స్పందించిన కమీషనర్ ఎవరయితే ప్రైవేట్ భూమి ఉండి ఇండ్లు కట్టుకొన్నారో వారికీ వారి పేరు మీద పన్ను రసీదు ఇవ్వటం జరుగుతుందన్నారు. డీకే పట్టాలకు " ది హొల్డర్ అఫ్ ది ప్రేమేసిస్ " అని పన్ను రసీదు ఇవ్వటం జరుగుతోందని తెలిపారు. అలానే ఇంటి పన్ను వేయకుండా ఉన్న వాటికీ వెంటనే పన్ను విధించవలసినిదిగా సంబంధిత రెవిన్యూ ఇన్స్పెక్టర్‌కి ఆదేశాలు ఇచ్చారు. బత్తుల వారి కుంటను శుభ్రపరిచి దానిని వాటర్ తో నింపవలిసిందిగా విన్నవించుకొనగా, ఈ బత్తుల వారి కుంట అభివృద్ధికి సుమారు 4కోట్ల రూపాయలతో ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ మరియు బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ద్వారా డెవలప్మెంట్ చేయటానికి జీవో విడుదల చేశారని తెలిపారు. దత్తాత్రేయ కాలనీ ప్రజలకు మంచి నీటి కోసం పైప్ లైన్స్ ఏర్పాటు చేయించగలరు అని కాలనీ వాసులు కమీషనర్‌ని తెలుపగా, రాంనగర్ 8వ లైన్ నుంచి పైప్ లైన్ వేయటానికి రైల్వే ట్రాక్ కిందగా వేయుటకు ఇప్పటికి రైల్వే వారికీ 33 లక్షల రూపాయలు వే లీవ్ ఛార్జిస్ చెల్లించామన్నారు. రైల్వే ట్రాక్ కిందినుంచి పైప్లైన్ ఏర్పాటు చేయుటకు అవసరమైన సొరంగంకు టెండరు వర్క్ ఇప్పటికే పూర్తి ఐంది అని, అలానే పైప్ లైన్ వేయుటకు టెక్నికల్ అప్రూవల్ రాగానే దానికి కూడా తొందర్లోనే టెండర్ వర్క్ పూర్తి చేసి పైప్ లైన్ ఏర్పాటు చేయటం జరుగుతుంది అని తెలిపారు. కమీషనర్ , కాలనీ లో గల కలవాలని వెంటనే శుభ్రపరచాలి అని సానిటరీ ఇన్స్పెక్టర్ ని ఆదేశించారు. అలానే దత్తాత్రేయ కాలనీ లో వెళ్లే మలుపు లో గల టాయిలెట్స్ దగ్గర కట్టి ఉన్న పశువులు, ఆ టాయిలెట్స్ ని వాడకుండా అపరిశుభ్రంగా ఉండటం గమనించి వెంటనే ఆ పశువులను అక్కడి నుంచి తీసివేయించి, మళ్ళీ ఆ టాయిలెట్స్ ని ప్రజలకు వాడుకలోకి తీసుకురావాలి అని సానిటరీ ఇన్స్పెక్టర్ ని ఆదేశించారు. స్వచ్ఛ హి సేవ కార్యక్రమంలో భాగంగా నగరం లోని మాతా శిశు వైద్యశాల, చర్చి, శివాలయం తదితర ప్రదేశలలో జరుగుతున్న పారిశుద్ధ పనులను పర్యవేక్షించి అక్కడి సిబ్బందికి తగు సూచనలు చేసారు. ఈ రోజు కార్యక్రమంలో ఒంగోలు నగర పాలక సంస్థ కమీషనర్ గారితో పాటు, 16 వ డివిజన్ కార్పొరేటర్, మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ , సానిటరీ సూపెర్వైజర్ ,సానిటరీ ఇన్స్పెక్టర్లు, రెవిన్యూ ఇన్స్పెక్టర్, 16వ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, సీపీఐ పార్టీ నాయకులూ ప్రకాష్ రావు, సచివాలయ సిబ్బంది, దత్తాత్రేయ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# తోట సుధాకర్‌కు నివాళులు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 27)**

ఈ నెల 27న, ఉదయం 11 గంటలకు స్వర్గీయ కామ్రేడ్ తోట సుధాకర్ ప్రసాద్ 23వ వర్ధంతిని పురస్కరించుకొని, ఒంగోలు ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలోని రెవెన్యూ భవనం నందు ఏర్పాటు చేసిన, తోట సుధాకర్ కాంస్య విగ్రహమునకు పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ రోణంకి ఐఏఎస్, ముఖ్య అతిథిగా విచ్చేసి సుధాకర్ ప్రసాద్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సర్వీసెస్ జిల్లా అధ్యక్షులు ఆర్‌విఎస్ కృష్ణమోహన్, కోశాధికారి జె.దానియేలు, కలెక్టరేట్ ప్రెసిడెంట్ ఊతకోలు శ్రీనివాసరావు, నాయకులు ఏపీజేఐ అమరావతి ఉమెన్ వింగ్ చైర్మన్ జయలక్ష్మి, కొండపి వెంకటేశ్వరావు, రాజేష్, కాశయ్య, కే వెంకటేశ్వర్‌రాజు, డ్రైవర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రసన్నాంజనేయ కుమార్, నాల్గో తరగతి సంఘం అధ్యక్షులు కోమటికుంట వెంకటేశ్వర్లు కలెక్టరేట్, ఆర్డీవో కార్యాలయం సిబ్బంది, ఏపీ జేఏసీ అమరావతి కార్యవర్గ సభ్యులు ఈ కార్యక్రమంలో హాజరై కామ్రేడ్స్ తోట సుధాకర్ ప్రసాద్‌కి నివాళులర్పించారు.

# వై.వీ.యూ స్పోర్ట్స్ బోర్డు ఎక్స్‌పర్ట్ మెంబర్‌గా డాక్టర్ దేవీ ప్రసాద్

## అభినందనలు తెలిపిన సహచర మిత్రులు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 27)**

వైఎస్సార్ కడప జిల్లాలో ఏర్పాటు చేయబడిన యోగి వేమన యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్పోర్ట్స్ బోర్డునకు ఎక్సుర్ట్ మెంబర్‌గా ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం డిప్యూటీ డైరెక్టర్, హెచ్.ఓ.డి.డాక్టర్ ఐ. దేవీ వరప్రసాద్ ను నియమిస్తూ వై.వి.యూ. స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ డాక్టర్ కే.రామ సుబ్బారెడ్డి ఉత్తర్వులను జారీ చేశారు. అక్టోబర్ 1వ తేదీన ఉదయం 11.30 గంటలకు, వై.వి.యూ. ఉప కులపతి ప్రొఫెసర్ కె.కృష్ణా రెడ్డి ఆద్వర్యంలో స్థానిక వైస్ ఛాన్సలర్ ఛాంబర్ నందు జరిగే ప్రత్యేక సమావేశానికి హాజరు కావాలని ఆయన తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సమావేశంలో 2024 – 25 విద్యా సంవత్సరానికి సంబంధించి స్పోర్ట్స్ విధానాలను అభివృద్ధి పరచడం, ఇంటర్ యూనివర్శిటీ టోర్నమెంట్స్, ఇంటర్ కాలిజియేట్ టోర్న మెంట్స్ నిర్వహణ, ఖేలో ఇండియా పోటీల నిర్వహణ తదితర అంశాల గురించి ఈ సమావేశంలో చర్చించనున్నారు. ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం, ఆంధ్ర కేసరి యూనివర్శిటీలలో సుధీర్ఘ అనుభవం కలిగిన డాక్టర్ ఐ.దేవీ వర ప్రసాద్ వై.వీ.యూ.స్పోర్ట్స్ బోర్డు ఎక్సుర్ట్ మెంబర్‌గా ఎంపిక కావడం పట్ల డాక్టర్ దేవీ వర ప్రసాద్‌కు ఆయన సహచర మిత్రులు, శ్రేయోభిలాషులు హృదయ పూర్వక అభినందనలు తెలిపారు.

# ఉలవపాడు పంచాయతీ కార్మికుల మెరుపు సమ్మె



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 27)**

మండల కేంద్రమైన ఉలవపాడు పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ కార్మికులు సమ్మె నిర్వహించారు. ఉలవపాడు పంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య 27 మంది తమ వేతనాలు పెంచాలని కనీసం 16వేలు ఇవ్వాలని కోరుతూ ఈరోజు పనులను బహిష్కరించి,పంచాయతీ ఆఫీస్ వద్ద బైటాయించి మెరుపు సమ్మెకు దిగారు. ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఆందోళన చేశారు.అనంతరం పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ కి,పాలకవర్గానికి వినతి పత్రం ఇచ్చారు. తక్షణమే తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. అప్పటివరకు విధులకు హాజరుకాము అని తేల్చి చెప్పారు. పంచాయతీ కార్మికుల ఆందోళనకు సీఐటీయూ జిల్లా నాయకులు జివిబి కుమార్ మద్దతుగా పాల్గొని మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ పెరిగిన ధరలతో, చాలీచాలని వేతనాలతో పారిశుద్ధ్య కార్మికులు పనిచేస్తున్నారని, వీరి సమస్య చాలా న్యాయమైనదన్నారు. పంచాయతీ కార్మికులు చేసే పనులు సమాజంలో మరెవరు చేయరని, తక్షణమే వీరి సమస్య పరిష్కరించాలని కోరారు. ఆదాయ వనరులు ఉన్న పంచాయతీలో కార్మికులకు ఎందుకు వేతనాలు పెంచరు. అని పాలకవర్గాన్ని అడిగారు. పదివేల రూపాయల వేతనంతో కార్మికుల ఇల్లు గడవదని పేర్కొన్నారు. తక్షణమే వేతనాల పెంపుదలకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికులు చేస్తున్న న్యాయమైన ఆందోళనకు సిఐటియు ఎప్పుడు తమకు మద్దతు గా ఉంటుందని చెప్పారు. ఐఎఫ్ టీయుజిల్లా నాయకులుఆర్ మోహన్ మద్దతుగా పాల్గొని మాట్లాడారు. కార్మికుల వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం ఇచ్చిన అనంతరం గ్రామ సర్పంచ్, కార్యదర్శి, ఉప సర్పంచ్, అధికార, ప్రతిపక్ష ప్రతినిధులతో చర్చలు జరిగాయి. వేతనాల పెంపు కొరకు సోమవారం నాడు పంచాయతీ పాలకవర్గం సమావేశమై నిర్ణయం చేస్తామని, మీ వేతనాలను పెంచుతామని హామీ ఇచ్చారు. దీంతో సమ్మె విరమించారు. సోమవారానికి వేతనాలు పెంపుదల కానట్లయితే నిరవధిక ఆందోళన చేయడానికి వెనకాడబోమని కార్మికులు హెచ్చరించారు. ఈ ఆందోళనలో పంచాయతీ కార్మికులు నరసింహం,బ్రహ్మయ్య, కామాక్షమ్మ, సునీత,రేఖ, ఏసమ్మ, మీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# శక్తి సదన్‌ను శుభ్రం చేసిన మహిళలు




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్, 27)**

కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు స్వచ్ఛతాహి భారత్ కార్యక్రమంలో భాగంగా ఒంగోలులోని ఆంధ్రప్రదేశ్ మహిళాభ్యుదయ సమితిచే నడపబడుతున్న శక్తి సదన్‌లోని మహిళల ద్వారా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. భారత ప్రభుత్వం ఇచ్చిన పిలుపుమేరకు అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు శక్తి సదన్ అనే షెల్టర్ హొమ్ కూడా ఈ కార్యక్రమంలో భాగస్వామి అయింది.. ఒంగోలులోని 19వ డివిజన్‌తో దామచర్ల సక్కుబాయమ్మ పాలిటెక్నికల్ కాలేజీ ఆవరణలో ఉన్న వాకింగ్ ట్రాక్‌ను శక్తి సదన్ షెల్టర్ హొమ్ లోని మహిళలందరూ కలిసి శుభ్రం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సంస్థ అధ్యక్షులు తేళ్లఅరుణ మాట్లాడుతూ ఈ దేశం మాకేమిచ్చింది అనే కాకుండా ఈ దేశానికి మనమేమి ఇచ్చాం అనే సందేశాన్ని కూడా పౌరులందరూ పాటించాలని కోరారు. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు ఇచ్చినఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని స్వచ్ఛతాహి ప్రోగ్రాం ద్వారా స్వచ్ఛమైన భారత్ నిర్మాణానికి అందరూ నడుము కట్టాలని అన్నారు .ఈ కార్యక్రమంలోపాల్గొన్న ఎక్స్ ఎంపీపీ చిరు తోటి నరసమ్మ మాట్లాడుతూ ఈ దేశంలోని యువత సమాజాన్ని స్వచ్ఛంగా తీర్చిదిద్దేందుకు ముందుకు రావాలని నడుం కట్టాలని పిలుపునిచ్చారు. సంస్థ కోశాధికారి బీరంఅరుణ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో కార్యక్రమాన్ని నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో శక్తి సదన్ వార్డెన్ కే శాంతి లత మలాన్ భాను సిహెచ్,బిరం అరుణ రెడ్డి ,కనకదుర్గ గుంటుపల్లి శ్రీదేవి, పరుచూరి నాగేంద్రమ్మ తదితర ఉద్యోగస్తులు ఇందులో భాగస్వాములు అయ్యారు.



# 28న మహాకవి జాషువా 129వ జయంతి సభ

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 27)**

స్థానిక ఒంగోలులోని సి.వి.యన్ రీడింగ్ రూం పై ఆవరణలో "శ్రీ నాగినేని నరసింహారావు మెమోరియల్ ఆర్ట్స్ అసోసియేషన్" ఆధ్వర్యంలో నవయుగ కవి చక్రవర్తి విశ్వకవి గుర్రం జాషువా 129 వ జయంతి సభ 28వ తేదీ శనివారం సాయంత్రం 5 గంటలకు జరుగుతుందని సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు మిడసల మల్లికార్జునరావు, కనమాల రాఘవులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షులు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ, నరసం గౌరవాధ్యక్షురాలు తేళ్ళ అరుణ, కళామిత్రమండలి (తెలుగు లోగిలి) సంస్థ జాతీయ అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మరావులు, విశిష్ట అతిథులుగా శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సమితి అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబు,డాక్టర్ సంతవేలూరి కోటేశ్వరరావు, నరసం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింహాద్రి జ్యోతిర్మయి,గుంటూరు సత్యనారాయణ తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కవులు, రచయితలు, కళాకారులు పాల్గొనాలని వారు కోరారు.

# ఏపీ బహుజన గిరిజన ఐక్యవేదిక

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా లక్కీపోగు వెంకట్రావు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 27)**

స్థానిక అంబేద్కర్ భవన్ ఆవరణంలో ఆంధ్రప్రదేశ్ బహుజన గిరిజన ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గంటా సుబ్బారావు చేతుల మీదుగా ఏపీ బహుజన గిరిజన ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొండపికి చెందిన లక్కీ పోగు వెంకట్రావును నియమించి వారికి నియామక పత్రాన్ని అందించి అభినందించారు. ఈ సందర్భంగా గంటా సుబ్బారావు మాట్లాడుతూ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన లక్కీపోగు వెంకటరావు గతంలో ప్రకాశం జిల్లాలో దళిత అణగారిన వర్గాల అభివృద్ధికి కృషి చేశారు. వారి ఇంకా ఎన్నో విధాలుగా ఈ దళిత బహుజన గిరిజన రాష్ట్ర ఐక్యవేదిక ద్వారా ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేయాలని ముందుకు సాగిపోవాలని ఆకాంక్షిస్తున్నామని తెలిపారు.

# విద్యార్థిని, విద్యార్థులకు మందులు పంపిణీ




**(షణ్ముఖ వెలుగు, పెద్దదోర్నాల, సెప్టెంబర్ 27)**

మండలంలోని చింతల ప్రాధమిక ఆరోగ్య కేంద్రము వైద్యాధికారి డాక్టర్ యం యాగ్నిక్ ఆధ్వర్యంలో చిన్న దోర్నాల యంపీ, యు,పి పాఠశాల నందు వైద్య శిబిరం నిర్వహించి చిరు వ్యాధులతో బాధపడుతున్న విద్యార్థులకు మందులు పంపిణీ కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యక్తి గత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత గురించి ఆరోగ్య,విద్య బోధించారు. పాఠశాల వెనుక భాగంలో నీరు నిలువ ఉన్న ప్రాంతంలో దోమ లార్వా వృద్ధి చెందకుండా ఫ్రై డే డ్రై కార్యక్రమంలో భాగంగా ఎబెట్ మరియు యాంటీ లార్వా చల్లటం జరిగినది. గ్రామ ప్రజలకు మన ఇంటిలల్లో వంట పాత్రలను శుభ్రంగా ఉంచుకోవాలి, మన ఇంటి చుట్టూ మురికి నీళ్లను నిలువ లేకుండా చూసుకోవాలని లేని పక్షంలో మనకు మలేరియా,డెంగు జ్వరాలు వంటి వ్యాధులు సంభవించే అవకాశం ఉన్నది.కావున ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని డాక్టర్ యం.యాగ్నిక్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చింతల సి.హెచ్.ఓ. పి.మంత్రు నాయక్,పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు యం.శ్రీనివాసులు, పాఠశాల విద్యకమిటి చైర్మన్ యక్కలి సుబ్బారావు,వైద్య ఇబ్బందులు ఎస్తేర్ రాణీ, ఏ.భరత్ భూషణ్,జే.వేంకటేశ్వర రెడ్డి, కే.వి.రాణీ, నాగలక్ష్మి, వాలిబాయి, సుబ్బాయమ్మ,యం.నాగలక్ష్మి, టి.ప్రియాంక, తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారాలతో వ్యాధులను దూరం చేసుకోవచ్చు

**అంగన్వాడి సూపర్వైజర్ ఆదిలక్ష్మి**

**దారావారి తోట అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహార మహోత్సవాలు**

**గర్భిణీలకు బాలింతలకు పౌష్టికాహారాల పై అవగాహన కల్పించిన అంగన్వాడీ అధికారులు**





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 27)**

పౌష్టికాహారంతో వ్యాధులు దూరమవుతాయని ఐసిడిఎస్ ఏ సెక్టర్ సూపర్వైజర్ కె.ఆదిలక్ష్మి తెలిపారు. పౌష్టికాహార మాసోత్సవాలను పురస్కరించుకొని ఒంగోలు అర్బన్ పరిధిలోని ఏ సెక్టార్ నందు గల ధారా వారి తోట అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు,ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్ర పరిధిలోని చిన్నారులకు, బాలింతలకు, గర్భిణీలకు పోషక ఆహార పదార్థాలు,చిరు ధాన్యాలపై అవగాహన కల్పించారు. అనంతరం సూపర్వైజర్ ఆదిలక్ష్మి మాట్లాడుతూ పౌష్టిక ఆహారాన్ని తీసుకోవడం వల్ల రక్తహీనత పోషకాహార లోపాన్ని నివారించుకోవచ్చు అని తెలిపారు. దీని ద్వారా వ్యాధులకు దూరంగా ఉండవచ్చు అన్నారు. పౌష్టికాహారంతో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. అనంతరం ఆకుకూరలు, కాయగూరలు, పౌష్టికాహార ప్రాముఖ్యతను తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నారావారి తోట అంగన్వాడి కార్యకర్త సృజనకుమారి, హెల్పర్ తిరుమలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు దసరా సెలవులల్లో ఉచిత శిక్షణ తరగతులు



**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 27)**

ప్రకాశం జిల్లా - స్టూడెంట్స్, టీచర్స్, ఎడ్యుకేటర్స్, పేరెంట్స్ (స్టెప్) ఆధ్వర్యంలో అక్టోబర్ 4 నుంచి 6 తేదీలల్లో 3 రోజులపాటు ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులకు ఉచిత శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నామని స్టెప్ సమన్వయకర్త యశ్వంత్ ఎడ్యుకేషన్ సొసైటీ గౌరవాధ్యక్షులు డాక్టర్ మొర్రి పిచ్చయ్య తెలిపారు. ఉపాధ్యాయులు వ్యక్తిత్వ వికాస మార్గదర్శకులుగా కావడానికి ఈ శిక్షణా తరగతులు దోహదపడతాయని తెలిపారు. విద్యార్థులల్లో ఉన్న మానసిక ప్రవర్తన లోపాలను సరిచేసి వారిలో ఆత్మ విశ్వాసం నింపి తద్వారా వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దడానికి ప్రతి ఉపాధ్యాయుడు వ్యక్తిత్వ వికాస మార్గదర్శకులు కావాలన్నారు. గుంటూరు జిల్లాలోని తుళ్లూరు మండలం, నెక్కల్లు గ్రామంలో ఉన్న శ్రీ రమణారావు- సావిత్రమ్మ ధ్యాన ఆశ్రమంలో ఉపాధ్యాయులు కుటుంబ సమేతంగా ఈ శిక్షణా తరగతులకు హాజరు కావచ్చని పేర్కొన్నారు. ఈ శిక్షణా తరగతులలో పాల్గొనే ఉపాధ్యాయులకు ఉచిత శిక్షణ, ఉచిత వసతి, ఉచిత భోజనం, ఉచిత మెటీరియల్ తో పాటు పార్టిసిపేషన్ సర్టిఫికెట్ ఇవ్వబడుతుందన్నారు. కావున ఈ శిక్షణా తరగతులకు హాజరు కావాలనుకున్న ఉపాధ్యాయులు ఈ 9912914628 నెంబర్కు ఫోన్ చేసి తమ పేర్లను నమోదు చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు. మరిన్ని వివరాలకు స్టెప్ వ్యవస్థాపకులు డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు 9030644440, ధర్మారెడ్డి 8143234555లను సంప్రదించాలని సూచించారు.

## మార్కాపురం అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్‌గా బాలయ్య



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 27)**

మార్కాపురం అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్‌గా బాలయ్య శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. మైలవరం డీటీఎఫ్ విధులు నిర్వహిస్తున్న ఆయన పదోన్నతిపై మార్కాపురం అసిస్టెంట్‌గా వచ్చారు. కార్యాలయ సిబ్బంది ఆయన్ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, ఎవరైనా మద్యం అక్రమ విక్రయాలు జరిపితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

# షూరిటీ లేక ఇబ్బందులు పడుతున్న ఖైదీలకు సాయం అందేలా చూడాలి

**కలెక్టర్ తమీమ్ అన్సారియా**

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 27)**

బెయిలు వచ్చినా షూరిటీ లేక ఇబ్బంది పడుతున్న పేద ఖైదీలకు ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయం అందించాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా చెప్పారు. శుక్రవారం ప్రకాశం భవనంలో ఆమె అధ్యక్షతన జిల్లా ఎంపవర్మెంట్ కమిటీ సమావేశం జరిగింది. జిల్లా జైలులోని ఖైదీలు, వారి కేసుల స్థితిగతులు, బెయిలు, తదితర అంశాలపై సమీక్షించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఈ సమావేశం నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం 210 మంది ఖైదీలు ఉన్నారని, 198 మంది విచారణ ఖైదీలు ఉన్నారని ఈ కమిటీ కన్వీనర్, జిల్లా జైలు సూపరింటెండెంట్ పి.వరుణారెడ్డి ఈ సందర్భంగా కలెక్టరుకు వివరించారు. వివిధ కేసులలో బెయిల్ మంజూరు అయినా దానికి తగిన షూరిటీ లభించక ముగ్గురు పేద ఖైదీలు జైలులోనే ఉంటున్నారని వరుణారెడ్డి చెప్పారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ నిజంగా వారు పేదలో కాదో విచారణ చేయాలని జిల్లా ప్రొబేషన్ అధికారిని ఆదేశించారు. నిజంగా పేదలైతే వారు బెయిల్ ద్వారా విడుదల అయ్యేలా అవసరమైన సహాయం ప్రభుత్వం తరపున అందేలా చూడాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.దీనా, జిల్లా ప్రొబేషన్ అధికారి పి.బాల ప్రభాకర్, పోలీసు శాఖ తరపున ఐ.టీ. కోర్ ఇన్స్పెక్టర్ వి.సూర్యనారాయణ, జిల్లా జైలర్ వి.రమేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# ఆధునిక పద్ధతులతో ప్రజలకు వైద్య సేవలు అందించాలి

**ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు**

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 27)**




దంత వైద్య నిపుణుల నూతన ఆధునిక పద్ధతులలో ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ ఉండాలని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు అన్నారు. ఒంగోలు నగరంలోని ఎమ్మెస్ ఫంక్షన్ హాల్ నందు ఆల్ ఇండియా ఓరల్ అండ్ మ్యాక్స్ ఫేషియల్ సర్జరీ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న సదస్సును తొలి రోజు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యులు అనేక రంగాల్లో ఉన్నప్పటికీ ప్రధానంగా దంత వైద్య విభాగంలో వస్తున్న ఆధునిక పద్ధతులను ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ కొత్త కొత్త సూచనలు చేస్తూ నూతన విధానాన్ని ప్రజలకు అందించాలని ఆయన కోరారు,ఈ 16వ కాన్ఫరెన్స్‌లో బెంగుళూరు కలకత్తా చెన్నై నగరాలకు చెందిన ప్రొఫెసర్లు పాల్గొని దవడ, ఎముకలు, నోటి సర్జరీ పై అవగాహన కల్పించారు,ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ నామినేని కిరణ్ , జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు రియాజ్,పార్టీ నాయకులు కంది రవిశంకర్, తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాలకు చెందిన దంత వైద్య నిపుణులు పాల్గొన్నారు.




# బాల, బాలికల ఉమ్మడి జిల్లా స్థాయి యస్.జీ.యఫ్ సెలక్షన్స్

**(షణ్ముఖ వెలుగు ఒంగోలు, సెప్టెంబర్ 27)**

ప్రకాశం జిల్లా (ఉమ్మడి) పరిధిలోని అన్ని మేనేజ్మెంట్ల పాఠశాలలకు చెందిన బాల, బాలికల ఉమ్మడి జిల్లా స్థాయి యస్.జీ.యఫ్ సెలక్షన్స్ కింద తెలియజేయబడిన గేమ్స్ ఈ నెల 30వ తేదీ సోమవారం నిర్వహించనున్నట్లు ప్రకాశం జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య కార్యదర్శి కె.వనజ పీడీ కార్యదర్శి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెపక్ తక్రా 14, 17 సంవత్సరముల బాల, బాలికలకు ఉదయం 9 గంటలకు కొనకనమిట్ల మండలం గొట్లగట్టు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో, టైక్వాండో 14, 17 సంవత్సరాల బాల, బాలికలకు ఉదయం 9 గంటలకు ముస్లిం కమ్యూనిటీ హాల్ ఇస్లాంపేట ఒంగోలులో నిర్వహిస్తారన్నారు. వాలీ బాల్ పోటీలు 14 సంవత్సరముల బాల, బాలికలకు మాత్రమే ఉదయం 9 గంటలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పేర్నమిట్ట నందు జరుగుతాయన్నారు. (నియోజకవర్గస్థాయిలో ఎంపికైన వారు వాలీబాల్ లో పాల్గొనవలెను). కావున ఉమ్మడి జిల్లాల పరిధిలోని పీఈటీ, పీడీలు ఆసక్తి కలిగిన విద్యార్థులతో ఆన్లైన్ ఎంట్రీ చేసుకుని , మాన్యువల్ ఎంట్రీ ఫార్మ్‌తో వచ్చి సెలెక్షన్స్‌లో పాల్గొనగలరని కోరారు. 17 సంవత్సరముల కేటగిరీలో పాల్గొనే ఇంటర్మీడియట్ విద్యార్థులు పదో తరగతి మార్కుల లిస్టు, ఆధార్ కార్డు, జ్ఞానభూమి చైల్డ్ ఐడి నెంబరు, సంబంధిత ప్రిన్సిపల్ ధ్రువీకరణంతో నిర్వాహకులకు సమర్పించి పాల్గొనవచ్చు. టైక్వాండో వివరాలకు 9493923121, సెపక్ తక్రా వివరాలకు 8184805547, వాలీ బాల్ వివరాలకు 7730004438 ను సంప్రదించాలన్నారు.

# నష్టపోయిన ప్రతి రైతు కుటుంబానికి రూ.30 వేలు ఇవ్వాలి

**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టెంబర్ 27)**

నష్టపోయిన ప్రతి రైతు కుటుంబానికి రూ.30 వేలు ఇవ్వాలని ఏఐకెఎఫ్ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు వున్నం రత్నం డిమాండ్ చేశారు. అఖిలభారత రైతు సమైక్య ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రథమ మహాసభ శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల్లో ఇల్లు లేని ప్రతి పేదవారికి పక్క గృహాలు కట్టించి ఇవ్వాలని, అదే విధంగా వరికపొడిసెల ప్రాజెక్టు లక్ష ఎకరాలు భూమికి సాగునీటి సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, ముస్లిం మైనార్టీ కార్పొరేషన్లు త్వరగా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు గూడా రమేష్, జిల్లా సహాయ ప్రధాన కార్యదర్శి కోమాటి మణికంతేశ్వరరావు, ఉమ్మడి గుంటూరు జిల్లా సహాయ కార్యదర్శి మాచవరపు నాగేశ్వరరావు, 8 మంది కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.




# ఉలవపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా పర్యాటక దినోత్సవ కార్యక్రమం



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 27)**

మండల కేంద్రమైన ఉలవపాడు జివి ఎస్ఎం జూనియర్ కళాశాలలో శుక్రవారం ప్రపంచ పర్యటక దినోత్సవం సందర్భంగా ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు పర్యటక దినోత్సవ ఆవశ్యతను వివరించారు. విద్యార్థినీ , విద్యార్థులకు స్వర్ణ ఆంధ్ర ప్రదేశ్ 2004 పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గారపాటి గోపీచంద్ ప్రకాష్, అధ్యాపకులు రఫీ, గంగాభవాని, హనుమంతరావు, వెంకటేశ్వర్లు, మాధవరెడ్డి, మల్లికార్జున, శ్రీనివాసులు పాల్గొన్నారు.



# క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యానికి దోహదం









**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 27)**

క్రీడలు శారీరక మానసిక ఆరోగ్యానికి దోహదపడుతాయని సిస్టర్ పాలిన్ అన్నారు. కనిగిరి నియోజకవర్గ స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడలలో కనిగిరి దిరిశవంచ కంచర్లవారిపల్లి లో జరిగిన ఆ క్రీడా పోటీలలో సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ట్రిపుల్ జంప్ ,షార్ట్ పుట్,హై జంప్, లాంగ్ జంప్,డిస్కస్ త్రో,జావలిన్ త్రో, కబడ్డీ, చెస్, ఖో ఖో,వాలీబాల్, షటిల్ బ్యాట్మెంట్ లలో అండర్ 14,అండర్ 17 పాల్గొని మండలం స్థాయిలో 50 మంది విద్యార్థులు సెలెక్ట్ అయ్యారు. నియోజకవర్గ స్థాయిలో తొమ్మిది మంది సెలెక్ట్ అయ్యారు. ప్రణీత్, గోపీచంద్, చైత్ర చెస్‌లో డిస్ట్రిక్ట్ సెలెక్ట్ అయ్యారు. బి. రాజ్యలక్ష్మి ,పి. అభిషేక్, ఎం ఉపదేశ్, పి. హరీష్ జావలిన్ త్రో జిల్లా సెలెక్ట్. లాంగ్ జంప్ హెన్రీ పాల్ డిస్ట్రిక్ట్ సెలెక్ట్.అండర్ 17 ట్రిపుల్ జంప్ బాయ్స్ అభిషేక్, ఫిలిప్ డిస్ట్రిక్ట్ సెలెక్ట్,గర్ల్ అండర్ 17 జే. కీర్తన.లు ఎన్నిక అయ్యారు. హెచ్. ఎమ్ సిస్టర్ పౌలిన్, ప్రిన్సీలు మాట్లాడుతూ క్రీడలు, ఆటలు రోజువారీ జీవితంలో ముఖ్యమైన భాగం. ఆటలు మరియు క్రీడలు మనల్ని ఆరోగ్యంగా, శక్తివంతంగా, స్నేహపూర్వకంగా ఉంచడానికి అనుకూలంగా ఉంటాయి. ఆరోగ్యకరమైన జీవనశైలి సానుకూల మనస్తత్వంతో ఎముకలు బలంగా, శక్తివంతంగా ఉండాలంటే వ్యాయామాలు చాలా ముఖ్యమన్నారు. వ్యాయామ ఉపాధ్యాయుడు బోయజ్ కుమార్ మాట్లాడుతూ గత సంవత్సరం జరిగిన పోటీలలో 40 మంది సెలెక్ట్ అయ్యారు .ఈ సంవత్సరం జరుగుతున్న పోటీలకు 50 మంది సెలెక్ట్ కావడం గర్వించదగ్గ విషయం అందుకు కారణం అయిన పేరెంట్స్, స్కూల్ సిబ్బంది హెచ్ ఎమ్ సిస్టర్ యొక్క సహకారం ఇలాగే విద్యార్థులలో ఉన్న క్రీడా సామర్థ్యంతో భవిష్యత్తు లో రాష్ట్ర స్థాయి లో జరిగే క్రీడలలో రానించగలరని వారు అన్నారు.

మండల స్థాయి, నియోజకవర్గ స్థాయి, జిల్లా స్థాయిలో సెలెక్ట్ అయిన వారందరిని సిస్టర్స్, టీచర్స్ అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్. ఎమ్ సిస్టర్ పౌలిన్, ప్రిన్సీ, బోయజ్ కుమార్, మిషక్ బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# లడ్డు ప్రసాదానికి జరిగిన అపరాధానికి ప్రాయశ్చిత్తంగా సంప్రోక్షణ కార్యక్రమం








**(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 27)**

తిరుమల తిరుపతి దేవస్థానంలో లడ్డు ప్రసాదానికి జరిగిన అపరాధానికి ప్రాయశ్చిత్తంగా క్షీరాభిషేకం పంచామృత అభిషేకాలు జలాభిషేకం సంప్రోక్షణ మొదలగు కార్యక్రమాలు వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, సతీమణి మాధవిలు, తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షులు సోమిశెట్టి శ్రీదేవి, రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్ కుమార్‌లు పాల్గొన్నారు. పొదిలి పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శాల నుండి ఆర్యవైశ్య సంఘాలు, వాసవి క్లబ్‌లు, విశ్వహిందూ పరిషత్ వారి ఆధ్వర్యంలో మహిళలు, భక్తులు మేళ తాళాలతో పెద్ద బస్టాండ్, చిన్న బస్టాండ్‌ల మీదుగా భక్తి శ్రద్ధలతో లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానానికి వందల సంఖ్యలో జల కళశాలతో తరలి వెళ్ళగా అక్కడ వేద పండితులు స్వామివారికి సంప్రోక్షణ కార్యక్రమం, క్షీరాభిషేకం, పంచామృతాభిషేకాలు నిర్వహించారు.

# బాలినేనిని కలిసిన జనసేన నాయకులు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 27)**

38వ డివిజన్ కార్పొరేటర్ మలగా రమేష్ ఆధ్వర్యంలో వారి అనుచరులు సుమారు 200 మంది మాజీ మంత్రి జనసేన నాయకులు బాలినేని శ్రీనివాస్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. కార్పొరేటర్ రమేష్ ఒక్కొక్కరిని బాలినేనికీ పరిచయం చేశారు. అందరం కలిసి కట్టుగా పని చేద్దామని బాలినేని వారికీ తెలిపారు.

# గుఱ్ఱం జాషువా జయంతి సభను జయప్రదం చేయండి

## ఎంఎస్‌పీ కందుకూరు నియోజకవర్గ ఇంచార్జి రావినూతల ముత్తు మాదిగ



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 27)**

నేడు కందుకూరు పట్టణంలో జరిగే గుఱ్ఱం జాషువా 129వ జయంతి సభను జయప్రదం చేయాలని రావినూతల ముత్తు మాదిగ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం కరేడు గ్రామంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉలవపాడు ఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షుడు రావినూతల ఐజక్ మాదిగ, ఎంఎస్‌పీ మండల అధ్యక్షుడు కరేటి గోపాల్, మండల కో కన్వీనర్ పున్నేపల్లి శ్రీనివాసులు మాదిగ, ఎంఆర్‌పీఎస్ కరేడు గ్రామ అధ్యక్షుడు కరేటి ఏలియా మాదిగ, ఎంఆర్‌పీఎస్ మండల నాయకులు గడ్డం నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత హి సేవ పై కళాజాత బృందం ఆధ్వర్యంలో అవగాహన



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 27)**

స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, మున్సిపాలిటీ కమిషనర్ ఆధ్వర్యంలో వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత,సీజనల్ వ్యాధులపై అవగాహన కోసం శుక్రవారం పురపాలక శాఖ,మెప్మా, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఎన్.జి.ఓ సంయుక్తగా కళాజాత నిర్వహించారు. ప్రజలందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,ఇంటి చుట్టుప్రక్కల నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని,తడి చెత్త,పొడి చెత్త వేరుచేయాలని కళాజాత ద్వారా కళాకారులు అవగాహన కల్పించారు. దీంతోపాటు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి విషజ్వరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూడా కళాకారులు తమ పాటలు,మాటల ద్వారా తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్,శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, కనిగిరి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ రామాంజనేయులు, శానిటరీ సెక్రెటరీలు మెప్మా సిబ్బంది,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ప్రతినిధులు,పురపాలక సిబ్బంది,కళాకారులు కిషోర్, రమణారెడ్డి, లోకేష్, పవన్, రాజశేఖర్,గుడ్ హెల్ప్ రమేష్ బాబు,సార్డ్స్ సంస్థ ఎస్.ఎమ్ సలోమి,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు

## ఎంపీ మాగుంట



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 27)**

తనను పార్లమెంటరీ కమిటీ చైర్మన్‌గా సిఫార్సు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎంపీ మాగుంట కృతజ్ఞతలు తెలిపారు. గృహ, పట్టణ వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా తనను లోక్ సభ స్పీకర్ నియమించారు. తనను ఈ కమిటీ చైర్మన్‌గా నియమించుటలో సిఫార్సు చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, సహకరించిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ నియామకంలో శ్రీజకు తోడ్పాటు అందించిన తన సహచర పార్లమెంటు సభ్యులకు, ప్రకాశం జిల్లా మంత్రులకు, శాసనసభ్యులకు, అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జీలకు, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులకు, నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

# విఎస్‌యూలో జాతీయ స్థాయి వర్క్‌షాప్

## ఔషధ పరిశ్రమలో గ్రీన్

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 27)**

కాకుటూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో శ్రీ పొట్టి శ్రీరాముల భవనంలో జాతీయ స్థాయి వర్క్‌షాప్ – ఔషధ పరిశ్రమలో గ్రీన్ కెమిస్ట్రీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎస్.విజయభాస్కర రావు, గౌరవఅతిథిగా, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.




అనంతరం ఉపకులపతి మాట్లాడుతూ, "గ్రీన్ కెమిస్ట్రీ సూత్రాలను ఔషధ పరిశ్రమలో అనుసరించడం ఎంత ముఖ్యమో, పర్యావరణ రక్షణలో ఇది ఎంతటి కీలక పాత్ర పోషిస్తుందో వివరించారు. తక్కువ వ్యర్థాలతో, పర్యావరణ హాని లేకుండా ఉన్నత స్థాయి ఔషధాలను ఉత్పత్తి చేయడం అవసరమని"ఆయన పేర్కొన్నారు. అనతరం విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ కె సునీత మాట్లాడుతూ పర్యావరణహితం, సురక్షితమైన ఔషధ ఉత్పత్తి ప్రక్రియలు, సేంద్రియ రసాయన శాస్త్రంలో తాజా పరిణామాలపై ప్రస్తుత పరిస్థితులు, భవిష్యత్ అవకాశాలపై చర్చ జరిగింది. వర్క్‌షాప్‌లో ఆచార్య ఎల్ రమేష్ గర్దాస్ గారు డిపార్టుమెంటు అఫ్ కెమిస్ట్రీ ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ మద్రాస్ చెన్నై, ఆచార్య ఎ జి దాము, డిపార్టుమెంటు అఫ్ కెమిస్ట్రీ యోగి వేమన యూనివర్సిటీ కడప, ఆచార్య ఉమా వెంకట సతీష్ గారు ల్యాబ్ ఆపరేషనల్ మేనేజర్ ఇంటర్ ఫీల్డ్ లాబరేటరీ విశాఖపట్నం, ప్రముఖ శాస్త్రవేత్తలు, పరిశోధకులు, పరిశ్రమ నిపుణులు పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపల్స్ ఆచార్య సిహెచ్ విజయ, వి ఎస్ యూ కావాలి కళాశాల ప్రిన్సిపల్స్ ఆచార్య టి వీరారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా డాక్టర్ వై విజయ, డాక్టర్ పి.త్రివేణి, యాన్.పుండరీ, కె సాయి లేఖ్య డాక్టర్ వి కృష్ణరెడ్డి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనారు.

# గిరిజనుల దుస్థితిపై చలించిన ఎమ్మెల్యే సోమిరెడ్డి

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 27)**

జిల్లాలో ఏ ప్రాంతానికి వెళ్లినా గిరిజనుల దుస్థితి చూస్తుంటే చాలా బాధ వేస్తోంది. నిన్న వెంకటగిరి శ్రీ పోలేరమ్మ తల్లి జాతర సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న తర్వాత డక్కిలి, రాపూరు మీదుగా నెల్లూరుకు తిరుగు ప్రయాణమయ్యాను. మార్గమధ్యలో డక్కిలి సమీపాన చెక్కా రిక్షాపై వెళుతున్న గిరిజన కుటుంబాన్ని చూసి కారు ఆపాను. వారి దగ్గరకు వెళ్లి చూస్తే చిన్నారుల వంటిపై దుస్తులు కూడా సరిగాలేవు. అందరితో పాటు ఆడుతూపాడుతూ బడికి వెళ్లి నాలుగు అక్షరాలు నేర్చుకోవాల్సిన ఆ బిడ్డలు చదువుకు దూరమై తల్లిదండ్రుల వెంట చిత్తుకాగితాలు ఏరుకునేందుకు వెళుతుండటం చాలా బాధ కలిగించింది. తాత్కాలికంగా వారికి దుస్తులు తీసివ్వమని నాలుగు రూపాయలు ఇచ్చా..కానీ సమస్యకు అది శాశ్వత పరిష్కారం కాదు. ఈ రోజు కూడా మామిడిపూడి -ముత్తుకూరు మార్గంలో నేలటూరుకు చెందిన ఓ కుటుంబం అదే పరిస్థితిలో ఎదురైంది. పిల్లలను బడికి ఎందుకు పంపడం లేదని తల్లిదండ్రులను ప్రశ్నించాను. అక్కడా..ఇక్కడా ఒకటే సమాధానం. ఆధార్ కార్డులు లేవని పంపడం లేదని చెప్పారు. ప్రస్తుత రోజుల్లో ప్రతి ఒక్కరికీ కనీస అవసరమైన ఆధార్ కార్డుకు కూడా గిరిజనులు నోచుకోకపోవడం వారి తప్పు కాదు. ప్రతి గ్రామంలో సచివాలయం, వాటిలో 12 మంది వరకు ఉద్యోగులు ఉన్నారు. అమాయకులైన గిరిజనులకు ఆధార్ కార్డు ఇప్పించలేని సచివాలయాలు ఎందుకు..ఉద్యోగులు ఎందుకు..గిరిజనుల అభ్యున్నతిని ఉద్యోగులే కాదు ప్రజాప్రతినిధులు, సాటి మానవులుగా ప్రతి ఒక్కరం బాధ్యత తీసుకోవాలి.

# పెద్ద మనస్సు చాటుకున్న చెన్నపల్లిపాళెం హైస్కూలు చిన్నారులు



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 27)**

విజయవాడ వరద బాధితుల సహాయార్థం తాము దాచుకున్న రూ.54,161 నగదును డీడీ రూపంలో తోటపల్లి గూడూరు మండలం చెన్నపల్లిపాళెం జెడ్పీ హైస్కూలు విద్యార్థులు అందజేశారు. సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయనిధికి డీడీ అందించారు. విద్యార్థుల ఔదార్యాన్ని సోమిరెడ్డి అభినందించారు. వరద బాధితులను ఆదుకునే విషయంలో అందరూ ఈ చిన్నారులను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకులు వీరబోయిన గంగాధర్ యాదవ్, ప్రధానోపాధ్యాయులు ఆర్.సాయి ప్రసాద్, ఉపాధ్యాయులు సీ.హెచ్.వి ఫణి కుమార్, వి. నళిని, ఎస్.విజయలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

# వేమిరెడ్డికి కీలక పదవి


## ఆనందోత్సవంలో వేమిరెడ్డి అభిమానులు, అనుచరులు

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్, 27)**



నెల్లూరు పార్లమెంటు సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి కీలకమైన పదవి దక్కింది. ఆయనకు ప్రతిష్టాత్మకమైన పార్లమెంట్ కమిటీ ఆఫ్ ఫైనాన్స్ సభ్యుడిగా నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఆ ప్రకటనలో పార్లమెంట్ కమిటీలకు చైర్మన్గా, సభ్యులుగా నియమిస్తున్నట్లు ఆ ప్రకటనలో తెలిపారు. అందులో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి కీలక స్థానం దక్కింది. లోకసభ, రాజ్యసభ జాబితాలో వేమిరెడ్డి పేరు ఉండటం వల్ల ఆయన అనుచర వర్గంలోనూ, జిల్లా తెలుగుదేశం పార్టీలో ను ఆనందోత్సవాలు వ్యక్తపరిచారు.

# నేడు గిద్దలూరు నగర పంచాయతీలో మన ఇళ్ళు, మన గౌరవం



**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 27)**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన "మన ఇళ్ళు - మన గౌరవం" కార్యక్రమం శనివారం ఉదయం 10గంటలకు గిద్దలూరు నగర పంచాయతీలో రాజానగర్‌లోని ఎన్ టి ఆర్ నగర్ నందు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొననున్నట్లు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. గిద్దలూరు పట్టణ టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పట్టణ ప్రజలు అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# పర్యాటక రంగంలోని మెరుగైన ఉద్యోగ ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలి

## జిల్లా కలెక్టర్ ఆనంద్



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 27)

పర్యాటక రంగంలో ఉన్న మెరుగైన ఉద్యోగ ఉపాధి అవకాశాలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం వెంకటాచలం మండలం గొలగమూడి సమీపంలోని ఇండియన్ ఇన్నిట్యూట్ ఆఫ్ టూరిజం, ట్రావెల్ మేనేజ్మెంట్ విద్యాసంస్థలో ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ జాతీయ స్థాయి విద్యాసంస్థ మన జిల్లాలో ఉండడం మనకెంతో గర్వకారణమన్నారు. దేశవ్యాప్తంగా పర్యాటక రంగంలో విద్యార్థులకు మెండుగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఉన్నాయని చెప్పారు. రాష్ట్రాలు, దేశాల మధ్య సత్సంబంధాలు మెరుగుపడటంలో పర్యాటక రంగానిది ప్రధాన భూమికగా కలెక్టర్



చెప్పారు. మన జిల్లాలో సుమారు వంద సంవత్సరాల పైబడిన చరిత్ర గల కలెక్టరేట్ భవనం, బారాషహీద్ దర్గా, జిల్లా గ్రంథాలయం మొదలైన అనేక పురాతన భవనాలు ఉన్నాయని, ఇలాంటి చారిత్రాత్మక, పర్యాటక ప్రదేశాలను విద్యార్థులందరూ సందర్శించాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు పర్యాటక రంగం గొప్పతనం తెలిసేలా జిల్లాలోని చారిత్రాత్మక, ఆధ్యాత్మిక ప్రదేశాల ప్రాధాన్యత తెలిసేలా డాక్యుమెంట్లను తయారుచేసి సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేసేలా చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఈ జాతీయ విద్యాసంస్థ ద్వారా ఒప్పందాలు కుదుర్చుకుని జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధికి కృషి చేస్తామని కలెక్టర్ చెప్పారు. విద్యార్థులకు వృత్తి నైపుణ్యాలను ఈ విద్యాసంస్థ ద్వారా మరింత మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ చెప్పారు. మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్న ఈ పర్యాటక విద్యా సంస్థ గురించి ప్రతి ఒక్కరికి తెలిసేలా అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు.

**విద్యార్థులతో మమేకమైన కలెక్టర్**

దేశవ్యాప్తంగా ఉన్న వివిధ రాష్ట్రాల నుంచి ఈ విద్యాసంస్థలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులతో కలెక్టర్ మమేకమయ్యారు. జిల్లాలో తాము సందర్శించిన ఆధ్యాత్మిక, చారిత్రాత్మక, సాంప్రదాయక ప్రదేశాలపై ఒక డాక్యుమెంట్ తయారు చేసి సోషల్ మీడియా ద్వారా ప్రజలకు చేరువ చేయాలని సూచించారు. ఈ రంగంలో ఉన్న ఉపాధి ఉద్యోగ అవకాశాలపై తమ తోటి విద్యార్థులకు విస్తృతంగా అవగాహన కల్పించి, పర్యాటక రంగం వైపు ఆకర్షితులయ్యేలా చూడాలని సూచించారు. అనంతరం విద్యార్థులందరూ కలెక్టర్ తో ఆటోగ్రాఫర్ తీసుకుని, గ్రూప్ ఫొటోలు దిగారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఇనిస్ట్యూట్ నోడల్ అధికారి సంజీవరెడ్డి, కోఆర్డినేటర్ శరవనణ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ అభిలాష్, జిల్లా టూరిజం అధికారి శ్రీనివాసరావు, తాసిల్దార్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# యర్రగొండపాలెం సబ్ రిజిస్టర్‌గా షేక్ సుల్తానా భాష బాధ్యతలు స్వీకరణ



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 27)

యర్రగొండపాలెం సబ్ రిజిస్ట్రార్‌గా షేక్ సుల్తాన్ భాష శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయ సిబ్బంది, స్టాంప్ వెండర్లు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వైపాలెం టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబును మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# నాయుడుపేట మున్సిపల్ కమిషనర్‌గా షేక్ ఫజులుల్లా



(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్జీ, సెప్టెంబర్ 27)

నాయుడుపేట మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా షేక్ ఫజులుల్లా శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, ప్రజా ప్రతినిధులు, పాలకమండలి సహకారంతో మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి మరొకరికి గాయాలు





(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, సెప్టెంబర్ 27)

బొలోరో వాహనం ద్విచక్ర వాహనం ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతి మరొకరికి గాయాలు.. బాధితులు , పోలీసులు తెలిపిన వివరాల మేరకు మార్కాపురం పట్టణంకు చెందిన కాసిం సాహెబ్, అతని మనవడు మహబూబ్ సాహెబ్ కురిచేడు నుంచి తోకపల్లి మీదుగా దోర్నాలకు బైకుపై వెళుతున్న సమీపంలో వెనకనుంచి బొలోరో వాహనం అతివేగంగా రావడం ఢీ కొనటంతో బైక్ పైన ఉన్న కాసిం సాహెబ్ అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు. మరొకరు మహబూబ్ సాహెబ్ గాయాలయ్యాయి. తోక పల్లి గ్రామ స్థానికులు వెంటనే శత గాత్రులను మార్కాపురం జిల్లా వైద్యశాలకు తరలించారు. పెద్దారవీడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, సెప్టెంబర్ 27)



గర్భిణీ స్త్రీలు పోస్టాహారం తీసుకోవడం వల్ల పుట్ట పోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని టిడిపిఓ ఎం.పద్మావతి తెలిపారు. పెద్దారవీడు మండలం స్థానికవరం 2 లోని అంగన్వాడి కేంద్రంలో శు క్రవారం పోషికాహార మహెూత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా గర్భిణీలకు బాలింతలకు పలు సూచనలు ఇవ్వడం జరిగినది. ఐదు సంవత్సరాల లోపల పిల్లలకు తల్లిపాలు ఇవ్వడం వల్ల వారు పటిష్టంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ లక్ష్మీదేవి. కార్యకర్తలు పద్మావతి, నారాయణమ్మ, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

# ముసికి సాగర్ నీళ్ళు విడుదల చేయాలి

## ఎన్ఎస్పి ఎన్ఇకి రైతు సంఘం వినతి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 27)

ముసికి 1 టిఎంసి సాగర్ నీళ్ళు వదిలి నదీ పరివాహక ప్రాంత ప్రజలను ఆదుకోవాలని నాగార్జున సాగర్ ఒంగోలు సూపరింటెండింగ్ ఇంజినీర్ను రైతు సంఘం నేతలు కోరారు. ఈ మేరకు స్థానిక ఎన్ఎస్పి ఎస్ఇ కార్యాలయంలో సూపరింటెండింగ్ ఇంజినీర్ను రైతు సంఘ నేతలు కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జుజ్జూరి జయంతిబాబు, పమిడి వెంకటరావు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో వర్షాలు పడక ముసి పరివాహన ప్రాంతంలో పైర్లు వేయలేపోయారని, మంచినీటికి కూడా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముసికి ఒక టిఎంసి సాగర్ నీరు ఇవ్వటం ద్వారా ఆ ప్రాంత 45 గ్రామాల ప్రజలను ఆదుకోవచ్చన్నారు. లక్షల క్యూసెక్కుల నీళ్ళు సముద్రానికి పోతున్న ఈ పరిస్థితులలో ఒంగోలు బ్రాంచి కాలువకు 1500 క్యూసెక్కుల నీళ్ళు ఇవ్వటం ద్వారా రామతీర్థం రిజర్వాయర్ నింపి అలుగు ద్వారా ముసికి నీటిని వదలవచ్చని సూచించారు. గత రెండు సంవత్సరాలలో ఈవిధంగా ముసికి నీళు . వచ్చినట్లు గుర్తు చేశారు. వివిధ మేజర్లు, వెలుగువారిపాలెం ఎస్కేప్ ద్వారా ముసికి నీరు నడపవచ్చని, ఆవిధంగా చర్యలు తీసుకోవాలని ప్రతినిధివర్గం ఎస్ఇను కోరారు. గతంలో కలెక్టర్ ప్రకాశం జిల్లాలో వరి సాగుకు నీరు ఇవ్వటం లేదని చేసిన ప్రకటనపై ప్రతినిధి వర్గం ప్రశ్నించారు.

**ముసికి నీళ్ళు వదిలే ఏర్పాట్లు చేస్తాం**

రైతు సంఘం చేసిన విజ్ఞప్తికి స్పందించిన ఎస్ఎస్పి ఎన్ఇ నాగ మురళీమోహన్ మాట్లాడుతూ ప్రకాశం జిల్లా పూర్తి స్థాయిలో నీటిని తీసుకోవటానికి ఉన్నతాధికారులతో మాట్లాడతానని, ఆవిధంగా రిజర్వాయర్ను నింపి ముసికి నీటిని వదలటానికి ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా వరి సాగుకు నీరు ఇచ్చే విషయమైం మరలా చర్చించామని, జిల్లాలో వరి సాగుకు నీరు ఇవ్వాలని నిర్ణయించుకున్నామన్నారు. ప్రాజెక్టు నిండి పుష్కలంగా నీరు ఉన్న నేపథ్యంలో రైతులు వరి సాగు చేసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఎపి కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎన్కె మాబు, వి.బాలకోటయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, కెజి మస్తాన్, ముప్పరాజు బ్రహ్మయ్య, ఎపి రైతు కూలి సంఘం నాయకులు పరిటాల కోటేశ్వరరావు, అఖిల భారత రైతు కూలి సంఘం నాయకులు నాగరాజు పాల్గొన్నారు.

# శ్రీ వేదగిరి లక్ష్మి నరసింహస్వామి కార్యనిర్వహణాధికారిగా వేమూరి గోపి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 27)



శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరు రూరల్ మండలం నరసింహకొండ పై వేంచేసియున్న శ్రీ వేదగిరి లక్ష్మి నరసింహస్వామి వారి దేవస్థానం నందు శుక్రవారం నాడు కార్యనిర్వహణాధికారిగా శ్రీ వేమూరి గోపి బాధ్యతలు స్వీకరించారు. ముందుగా మెట్ల పూజ నిర్వహించి మెట్ల మార్గం ద్వారా కాలినడకన కొండ పైకి చేరుకొని శ్రీ స్వామి వారికి అమ్మవారికి విశేష పూజలు నిర్వహించిన అనంతరం ఆయన కార్యనిర్వహణాధికారిగా ప్రస్తుతం ఉన్న నెల్లూరు పరిశీలకులు యం.సుదీర్ నుండి భాధ్యతలు స్వీకరించారు. అనంతరం దేవస్థాన అర్చక స్వాములు వేదమంత్రాలతో ఆశీస్సు లు అందచేసారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ శ్రీ వేదగిరి లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం కశ్యప మహాముని చే ప్రతిష్ఠ చేయబడి అతి ప్రాచీనమైన పురాతనమైన దేవస్థానం మరియు వైఖానస ఆగమ అనుసారం నిర్వహించబడే ప్రతిష్టాత్మకమైనది అని ఈ దేవస్థానం కార్యనిర్వహ ణాధికారిగా భాధ్యతలు చేపట్టడం పూర్వజన్మ సుకృతం అని ఆయన తన భక్తిని చాటుకున్నారు. దేవదాయ ధర్మదాయ శాఖామాత్యులు శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి గారు , పార్లమెంట్ సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, అధికార ,అనధికార ప్రజా ప్రతినిధిలు సహకారంతో, దాతల దాతృత్వం తో దేవస్థాన అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ పరిశీలకులు యం. సుదీర్ , దేవస్థాన అర్చక స్వాములు శ్రీ కృష్ణమా చార్యులు, అప్పలా చార్యులు, మురళిధరా చార్యులు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

# డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫోరం సెమినార్ కరపత్రాల ఆవిష్కరణ

కరపత్రాలు ఆవిష్కరించిన మెప్మా పి డి రవికుమార్, నాగేశ్వరరావు






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 27)

డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో త్వరలో ఒంగోలులో నిర్వహించే 75 ఏళ్ల స్వాతంత్ర భారత దేశంలో జర్నలిస్టుల పాత్ర - జర్నలిస్టుల సమస్యలు అనే అంశంపై నిర్వహించే సెమినార్ వాల్పోస్టర్ను పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ టి రవికుమార్ ఆవిష్కరించారు.అదేవిధంగా, పేస్ఎన్ఆర్ ఒలంపియాడ్ స్కూల్ డైరెక్టర్ పి నాగేశ్వరరావు కరపత్రాలు ఆ విష్కరించారు . కార్యక్రమంలో డీజేఎఫ్ అధ్యక్ష , కార్యదర్శులు జి. శివాజీ, ఎల్. రాజు, ఉపాధ్యక్షులు ఉబ్బా అశోక్ , వ్యవస్థాపక అధ్యక్షులు బి. శ్రీనివాసరావు, కోశాధికారి పి. సురేంద్ర, సభ్యులు పి. సతీష్ , శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ కమిషన్ సభ్యుల పర్యటనను విజయవంతం చేయండి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 27)

జాతీయ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ ప్రకాశం జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం జిల్లాకు రానున్నారని బహుజన, గిరిజన ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు గంటా సుబ్బారావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాకు విచ్చేయు సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లాలో ఉన్నటువంటి గిరిజనులు వారి వారి సమస్యల మీద వినతి పత్రాలు సమర్పించాలని కోరారు.

# సోమిరెడ్డికి నీరాజనం పలికిన మామిడిపూడి వాసులు






**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 27)**

మూడో సారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక తొలిసారిగా గ్రామానికి వచ్చిన సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి అపూర్వ స్వాగతం లభించింది. 101 గుమ్మడికాయలతో సోమిరెడ్డికి గ్రామస్తులు దిష్టితీశారు. గ్రామంలోని గుడిలో 101 టెంకాయలు కొట్టి మొక్కు చెల్లించుకున్నారు. మామిడిపూడిలో అడుగుపెట్టిన దగ్గర నుంచి ఎస్సీ కాలనీ వరకు పూలవర్షం కురిపించి అభిమానం చాటుకున్నారు ప్రజానీకం. దారిపొడవునా టీడీపీ , జనసేన -బీజేపీ ప్రభుత్వం వందరోజుల పాలనలో తీసుకున్న నిర్ణయాలు, అమలు చేసిన పథకాలను వివరించడంతో పాటు ప్రజల సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారంపై భరోసా ఇస్తూ ముందుకు సాగారు సోమిరెడ్డి. ఎస్సీ కాలనీలోని ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం స్థానికులకు ఆత్మీయ పలకరింపు లభించింది. భారీ మెజార్టీతో మూడో సారి అసెంబ్లీకి పంపిన సర్వేపల్లి నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటానని, ప్రతి సమస్యను పరిష్కరించడంతో పాటు అభివృద్ధిలో తన మార్కు చూపిస్తానని స్పష్టం చేశారు.

## దోర్నాలలో స్వర్ణాంధ్ర 2047 పై అవగాహన కార్యక్రమం



**(షణ్ముఖ వెలుగు, పెద్ద దోర్నాల, సెప్టెంబర్ 27)**

దోర్నాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వర్ణాంధ్రఏ2047పై శుక్రవారం నాడు విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర అభివృద్ధిలో ప్రజలు భాగస్వామ్యం కావాని, అభివృద్ధి కొరకు ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలనే విషయాలపై ప్రభుత్వం నిర్వహిస్తున్న సర్వే గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సావిత్రి, గ్రామ సచివాలయం 3, 4 కార్యదర్శులు కృపాచారి, బ్రహ్మాచారి, వెల్ఫేర్ అసిస్టెంట్ రమణారెడ్డి, డిగ్రీ కాలేజ్ లెక్చరర్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## కంభంలో రెచ్చిపోయిన దొంగలు





**(షణ్ముఖ వెలుగు, కంభం, సెప్టెంబర్ 27)**

కంభం పట్టణంలోని లలిత ఏజెన్సీస్ ఎలక్ట్రికల్ షాప్‌లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. షాప్ గోడకు రంధ్రం వేసి షాపులోకి ప్రవేశించిన దొంగలు షాప్ కౌంటర్ లో ఉన్న లక్ష రూపాయల నగదు తో పాటు షాపులోని విలువైన ఎలక్ట్రికల్ సామాన్లను దొంగిలించి తీసుకువెళ్లారు. ఉదయాన్నే షాపుకు వచ్చిన యజమాని దొంగలు పడ్డారన్న విషయాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు. రంగంలోకి దింపిన క్లూస్ టీమ్ సహాయంతో వేలిముద్రలు సేకరించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## సీఎం సహాయ నిధికి విరాళం



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 27)**

విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు పెద్దారవీడు మండలం సుంకేసుల గ్రామం టిడిపి నాయకులు ముందుకు వచ్చి సీఎం సహాయ నిధికి రూ 50 వేల రూపాయలు అందించి మానవత్వం చాటుకున్నారు. శుక్రవారం యర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబును మార్కాపురంలోని తమ నివాసంలో సుంకేసుల గ్రామ టిడిపి నాయకులు మాజీ ఎంపీపీ చంద్రగుంట్ల నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ అనుముల ప్రసాదు రూ.50,000 నగదు అందించారు. అనంతరం ఇన్చార్జి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు.

## ఇంకుడు గుంత నిర్మాణం



**(షణ్ముఖ వెలుగు, వెలిగండ్ల, సెప్టెంబర్ 27)**

మండలంలోని కంకణంపాడు గ్రామంలో రిలయన్స్ ఫౌండేషన్, ఎన్జీవో సహకారంతో పీర్ల చావిడి బీసీ కాలని వద్ద కమ్యూనిటీ సోక్ పిట్ నిర్మిచడం జరిగింది.అంతకు ముందు నీరు అంతా రోడ్డు మీదకు వచ్చేదని ఇప్పుడు అక్కడ ఆగకుండా ఇంకుడు గుంతలోని వెళ్తుందని కాలని వాసులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వెలిగండ్ల మండల %=.ఖీడ ాూ=ఖూ% మండల కోఆర్డినేటర్ వేసపోగు చినబాబు పాల్గొన్నారు.

## ఆత్మకూరు ఆర్డీఓగా భూమారెడ్డి పావని

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 27)**



ఆత్మకూరు నూతన ఆర్డీఓగా భూమిరెడ్డి పావని నియమితులయ్యారు. కడప జిల్లా వాసి అయిన ఆమె గ్రూప్ వన్ పరీక్షలలో ర్యాంక్ 2గా అత్యధిక ప్రతిభతో గత ఏడాది ఆర్డీవోగా నియమితులయ్యారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఆమెను ఆత్మకూరు ఆర్డీవోగా నియమించారు. త్వరలోనే ఆమె బాధ్యతలు చేపట్టనున్నారు.

## సమాచార హక్కు చట్టం 2005 పై అవగాహన కార్యక్రమం

### ఏవోసిహెచ్ వెంకటేష్

**(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, సెప్టెంబర్ 27)**



స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆర్టీఐ యాక్ట్ కమీషనర్ చావలి సునీల్ ఉత్తర్వుల మేరకు జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు మండల వ్యవసాయ అధికారి సి హెచ్ వెంకటేష్ ఆధ్వర్యంలో మండలంలోని మండల స్థాయి అధికారులకు, సదరు సిబ్బందికి మరియు రైతులకు సమాచార హక్కు చట్టం-2005 పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి సి హెచ్ వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వ విభాగాలు ప్రజలకు జవాబుదారిగా ఉండటం సమాచారంలో పారిదర్శకత ఉండటం ప్రభుత్వ కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహించుకోవచ్చని తెలియజేశారు. సమాచార హక్కు చట్టం అనగా ఏ అధికార యంత్రాంగం నియంత్రణ కింద ఉన్న ఏ సమాచారమైన ఈ సమాచార హక్కు చట్టం కింద ప్రతి పౌరునికి తనిఖీ చేసే హక్కు రికార్డుల్లో ఉన్న సమాచారన్ని తెలుసుకునే హక్కు ఉంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు మరియు గ్రామ స్థాయి సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పాపాయిపల్లిలో క్షుద్ర పూజల కలకలం




**(షణ్ముఖ వెలుగు, బేస్తవారిపేట, సెప్టెంబర్ 27)**

బేస్తవారిపేటలో క్షుద్ర పూజల దృశ్యాలు ఇప్పుడు కలకలం సృష్టిస్తున్నాయి. బెస్తవారిపేట పాపాయి పల్లి గ్రామంలో ఓ మహిళ ఇంటి మెట్ల వద్ద క్షుద్ర పూజలు నిర్వహించారు గుర్తుతెలియని వ్యక్తులు. రక్ష రేకు మీద మహిళ పేరు రాసి ఆమె కనిపించకుండా పోవాలని నిమ్మకాయలు కుంకుమ కలిపి ఇంటి మెట్ల వద్ద ఉంచిన వైనం. ఇప్పుడు స్థానికంగా ఈ ఘటన వైరల్ గా మారింది.

## జాతీయ రహదార్ల, ప్రతిపాదిత రైల్వే మార్గాలకి భూసేకరణ పనులు వెంటనే పూర్తి చేయాలి

### జెసి గోపాలకృష్ణ



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 27)**

జిల్లాలో నుంచి వెళ్తున్న జాతీయ రహదారులు, ప్రతిపాదిత రైల్వే మార్గాలకు పెండింగ్ భూసేకరణ పనులను త్వరగా పూర్తిచేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ ఆదేశించారు. ఈ పనులకు సంబంధించిన అధికారులతో శుక్రవారం ఆయన ప్రకాశం భవనంలో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే మార్గంతో పాటు 565, 544(డీ), 544(జీ), 216, 765, 167(బీ) జాతీయ రహదారులను సంబంధించిన పెండింగ్ భూ సేకరణ పనుల వివరాలను జాయింట్ కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పునరావాసము, పెండింగ్లో ఉన్న నష్టపరిహారము, కోర్టు కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించాలని ఆయన దిశా నిర్దేశము చేశారు. ఈ సమావేశంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్, కనిగిరి ఆర్డిఓ జాన్ ఇర్విన్, ఒంగోలు ఆర్డిఓ సుబ్బారెడ్డి, జాతీయ రహదారులు, రైల్వే శాఖ అధికారులు, సంబంధిత మండలాల తహసీల్దారులు పాల్గొన్నారు.

